ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—74003
Office—Three Lines—72126
Reg. H. 309.
ఉదయం **
Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
క్లాజిఫైడ్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 18 8—00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 వెలలకు „ 2—00
కంపెనీ టెండర్లు, కోర్టువాటీములు, „ 4—00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు (సర్ ఛార్జీ అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

వివాహాలకు ప్రత్యేకంగా వచ్చాయి
* బనారస్ * బెంగుళూరు
ధర్మవరం * కంచి
చీరలు
సరికొత్త డిజైన్లు
బుల్‌చంద్ అండ్ కో
అబిడ్ రోడ్, హైదరాబాద్, ఫోన్: 412331
(Khan & Sons)

సంపుటి 8 : సంచిక 191 * సికిందరాబాద్ 15—4—1968 సోమవారం * 4 పేజీలు : 12 పైసలు

ముఖ్యమైన పరిశ్రమలకు స్వతంత్ర ప్రతిపత్తికల అభివృద్ధి బోర్డులు

పరిపాలనా సంస్కరణల కమిషన్ అధ్యయన బృందం సిఫార్సు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (పి. టి. ఐ.)

ప్రధానమైన పరిశ్రమలకు వేర్వేరుగా స్వతంత్రాధికార ప్రతిపత్తికల అభివృద్ధి బోర్డులను ఏర్పాటు చేయాలని పరిపాలనా సంస్కరణల కమిషన్‌కు చెందిన బృందం సిఫార్సు చేసింది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (పిటిఐ)

ప్రధానమైన పరిశ్రమలకు వేర్వేరుగా స్వతంత్రాధికార ప్రతిపత్తికల అభివృద్ధి బోర్డులను ఏర్పాటు చేయాలని పరిపాలనా సంస్కరణల కమిషన్‌కు చెందిన బృందం సిఫార్సు చేసింది:

ఈ సంస్థలు ఆయా పరిశ్రమల ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించడం, ప్రభుత్వానికి, టారిఫ్ కమిషన్, పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ వంటి సంస్థల అవసరమైన సాంకేతిక సలహాలను ఇవ్వటంవంటి బాధ్యతలు చేపట్టవచ్చు.

ఈ సంస్థలకు (బోర్డులను) ఆయా మంత్రిత్వశాఖల క్రింద పనిచేసేశాఖాయలయాలుగా పరిగణించరాదనీ నిర్ణీత బాధ్యతల నిర్వాహణకు అవసరమైన అధికారాలు కూడా ఆ సంస్థలకుఉండాలని అధ్యయనబృందం సిఫార్సు చేసినది.

ఈ సూత్రానికి అనుగుణంగా జవుళి పరిశ్రమ (నూలు, జనము, ఉన్ని పరిశ్రమలు) వ్యవహారాలను చూసేందుకై "జవుళి పరిశ్రమాభివృద్ధి మండలి"ను ఏర్పాటు చేయాలని అభ్యుదయ విపరించింది.

దేశ పారిశ్రామికాభివృద్ధిని పరిశీలించేందుకై ఇదివరకే ఒక పర్యాయం "పారిశ్రామిక కమిషన్"ను నియమించాలనికూడా ఆబృందం సూచించింది. ప్రణాళికలను రూపొందించడం, పరిశ్రమలు హరిగా అభివృద్ధి పరిశోధనా కార్యక్రమాల విషయంలో ప్రభుత్వానికి ప్రణాళికా సంఘానికి, తోడ్పడగలదని ఆ బృందం వివరించింది.

ప్రభుత్వవిభాగాల రచనలో పరిశ్రమలకు కూడా తగుస్థానం ఇవ్వడం అవశ్యకమనీ. అందుకొరకై పరిశ్రమల అభివృద్ధి మండలులను పటిష్టం చేయాలనీ, పరిశ్రమలనుండి కొద్దిమొత్తంగా సెస్సు వసూలు చేయడంద్వారా ఆ మండలులకు సమర్థులైన సిబ్బందిని సమకూర్చాలనీ ఆ బృందంసూచించింది.

సాంకేతికాభివృద్ధి శాఖ డైరెక్టర్ జనరల్ కార్యాలయ పునర్వ్యవస్థీకరించాలని పారిశ్రామికాభివృద్ధి డైరెక్టరేట్ అని పేరుపెట్టాలని బోర్డో సంబంధించింది.

'తమిళ సేన' అవతరణ

మధురై, ఏప్రిల్ 14 (పిటిఐ)

డి.ఎమ్.కె. మధురై శాఖ నేడిక్కడ సమావేశమై "తమిళ సేన" ఏర్పాటు చేసింది.

"దేశంలోను విదేశాలలోనూ ఉన్న తమిళుల శ్రేయస్సాధన, వారి ప్రయోజనాల పరిరక్షణ ఈ కొత్త సైన్యం యొక్క ప్రకటించారు.

"తమిళులకు తగిన రక్షణ కల్పించవలసిందిగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలను అభ్యర్థిస్తారు. ప్రభుత్వాలు ఈ విషయంలో విఫలమైతే "తమిళ సేన" ప్రత్యక్ష చర్యలకు పూనుకొంటుంది.

ఈ సేన డి. యం. కె. పార్టీకి అనుబంధంగా పనిచేస్తుంది. ప్రభుత్వంతోను ప్రభుత్వం స్థాపించిన స్వచ్ఛంద సేవకుల దళంతోను ఈ కొత్తసైన్యానికి సంబంధం ఉండబోదు.

డి. యమ్. కె. మధురై శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ముత్తు ఈ సైన్యానికి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

బెల్గ్రేడ్ బాన్ ప్రభుత్వ మంత్రుల ప్రయాణంపై ఆంక్షల విధింపు

బాన్, పశ్చిమ జర్మనీ, ఏప్రిల్ 14 (రాయిటర్)

పశ్చిమ జర్మనీ మంత్రులు ఉన్నతాధికారులు, తమ భూభాగంమీదుగాపశ్చిమ బెర్లిన్‌కు రాకపోకలు సాగించరాదని తూర్పుజర్మనీ నిషేధించింది.

'నిజలింగప్ప ద్వంద్వ పాత్రకు కాంగ్రెస్ వాదులు వ్యతిరేకమే'

హనుమంతయ్య ప్రకటన

బెంగుళూరు, ఏప్రిల్ 14

కాంగ్రెస్ అధ్యక్షుడుగా, మైసూరు ముఖ్యమంత్రిగా శ్రీ నిజలింగప్ప ఏకకాలంలో రెండు పదవులలో కొనసాగడానికి కాంగ్రెసు వాదులు సాధారణంగా వ్యతిరేకమని పరిపాలనా సంస్కరణల సంఘాధ్యక్షుడు శ్రీ కె. హనుమంతయ్య నేడు చెప్పారు.

ఇక్కడ కర్ణాటక జర్నలిస్టుల యూనియన్ కార్యాలయంలో విలేకరుల ఇష్టాగోష్ఠి సమావేశంలో మాట్లాడుతూ శ్రీ హనుమంతయ్య, కాంగ్రెస్‌లోని సోషలిస్టు వర్గంమాత్రమే వ్యతిరేకిస్తున్నదనడం సరికాదని చెప్పారు. కాంగ్రెస్‌లో సోషలిస్టు కార్యాచరణ వాదులుగా చలామణి అవుతున్న వర్గానికి పెద్దగా పలుకుబడి ఏమీ లేదని శ్రీ హనుమంతయ్య అన్నారు.

సాధారణంగా కాంగ్రెస్ వాదులకు ఏకకాలంలో పెక్కు బాధ్యతలను అప్పగించారని ఆయన అన్నారు.

సాధారణంగా కాంగ్రెస్ వాదులకు ఏకకాలంలో పెక్కు బాధ్యతలను అప్పగించరాదని ఆయన అన్నారు.

యు. పి.లో మధ్యాంతర ఎన్నికలకే కేంద్రం నిర్ణయించే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (యు. ఎన్. ఐ)

శాసన సభను రద్దుచేసి, మధ్యాంతర ఎన్నికలు జరుపాలన్న గవర్నర్ సిఫార్సుమేరకు రాష్ట్ర కాంగ్రెస్ వాదులలో కొందరు బహిరంగంగా విమర్శించిన కారణంగా, నిర్ణయం గైకొనడంలో కేంద్ర నాయకత్వానికి సంకట పరిస్థితి ఎదురైంది.

ఇది ఇలా ఉండగా ఉత్తరప్రదేశ్ సమస్యలుకోసం సత్వరచర్యకుకొనిరావడానికి ప్రతిపక్ష నాయకులు యత్నిస్తున్నారు. గవర్నర్ చర్యను ప్రతిఘటించాలనీ, గవర్నర్ చేసిన సిఫార్సులను తిరస్కరించవలసినదిగా రాష్ట్రపతికి విజ్ఞప్తి చేయాలని వామపక్షాలకు చెందిన సభ్యులకు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ పర్వతాపాండే (మిత—కమ్యు) నేడు విజ్ఞప్తి చేసారు.

యు. పి. విధాయక్ దళ్ నుండి స్వతంత్రపార్టీ సభ్యుల నిష్క్రమణ

జాతీయ కార్యవర్గం ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 పి. టి. ఐ

స్వతంత్రపార్టీ జాతీయ కార్యవర్గ నేడు యు. పి. శాసనసభలోగల తమ ఏడుగురు సభ్యులను విధాయక్ దళ్‌ను వదలి రావలసిందిగా ఆదేశించింది.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రంగనేకర్ పత్రికావిలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ తమ పార్టీ సభ్యులు తటస్థంగా ఉండగలరని. కాంగ్రెసుకు మెజారిటీ ఉందా లేక విధాయక్ దళ్‌కు మెజారిటీ ఉందా నిర్ణయించడానికి ఒకపద్ధతి కనిపెట్టాలని ఆయన అన్నారు.

ఫిలిమ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థుల సమ్మె

పూనా ఏప్రిల్ 14 (పి.టి ఐ)

పూనా ఫిలిమ్ ఇనిస్టిట్యూటుకు చెందిన 130మంది విద్యార్థులు ఈనెల 21నుండి నిరవధికసమ్మె సాగిస్తున్నారు.

మూసివేసిన జవుళి మిల్లుల కార్మికులకు రేపే ఉద్యోగాలు

అహమదాబాద్, ఏప్రిల్ 14(యు.ఎన్.ఐ)

జవుళి మిల్లులు మూసివేతవల్ల ఉద్యోగం కోల్పోయిన కార్మికులకు రేపే ఉద్యోగాలను చూపించడానికి గైకొనవలసిన చర్యలను గుజరాత్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి హితేంద్ర దేశాయి నేడు ఇక్కడ ఐ. యన్. టి. యు. సి. మహాసభలలో చెప్పారు.

బాన్ విదేశాంగమంత్రి పుత్రునితోసహా 50మంది అరెస్టు

బాన్, ఏప్రిల్ 14 పిటిఐ

వామపక్ష విద్యార్థినాయకుడు రూడి డట్‌స్కీపై హత్యాయత్నానికి నిరసనగా విద్యార్థుల ప్రదర్శన సందర్భంగా పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి విల్లీ బ్రాంట్ పుత్రుడు పీటర్ బ్రాంట్‌తో సహా 50 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

తూర్పుపాకిస్తాన్‌లో 200 మంది మృతి: అధికార ప్రకటన

ఢాకా, ఏప్రిల్ 14 (యు.పి ఐ)

గతవారం తూర్పుపాకిస్తాన్‌లో సంభవించిన తుఫానులో మృతుల సంఖ్య [illegible] అని గాయపడిన వారిసంఖ్య 1400 అని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ ముత్తలిఫ్ నేడు ప్రకటించారు.

గౌహతిలో పి.టి.ఐ. వార్తాసంస్థ సిబ్బందిపై సైనికుల దౌర్జన్యం

గౌహతి, ఏప్రిల్ 14 (పిటిఐ)

సాయుధులైన సైనికాధికారులు ఇద్దరు నేటి సాయంత్రం ఇక్కడ పి. టి. ఐ. వార్తాసంస్థ కార్యాలయంలోకి ప్రవేశించి మేనేజర్ శ్రీ మాణిక్య చక్రవర్తిని బయటకు ఈడ్చి తీవ్రంగా కొట్టినారు, శ్రీ చక్రవర్తి తీవ్రంగా గాయపడినారు. ఆయన దుస్తులు రక్తసిక్తమైనవి.

శ్రీ చక్రవర్తిపై జరుగుతున్న దౌర్జన్యాన్ని చూచి ఆయనను కాపాడడానికి వచ్చిన అతన్ ప్రసాద్ బరువా అనే మరొక ఉద్యోగిపైకి దాదాపు 40 మంది సాయుధ సైనికులు, ఒక్కుమ్మడిగా ఉరికి ఆయనను పట్టుకొని తుపాకి మడిమలతో బాదుతూ, బూటు కాళ్ళతో తొక్కుతూ బయటికి ఈడ్చి తమజీపులోకి తోసివేస్తూ ఉన్నతరుణంలో శ్రీ చక్రవర్తి అక్కడనుండి తప్పించుకొని పరారయినారు.

ఈ సైనికాధికారులు వీరితో ఉన్న ఇతర సైనికులు అంతకు ముందు అదే పేటలోని పెక్కు ఇళ్ళపై దాడిచేసి ఈ ఇళ్ళలో ఉన్న పౌరులను కొట్టినారని తెలిసినది, సైనికుల దౌర్జన్యానికి గురియైనవారిలో ఐదుగురు ఈ విషయం పోలీసులకు ఫిర్యాదుచేసారు.

ఈ దాడి సమాచారం అందగానే జిల్లా డిప్యూటీ కమిషనర్ శ్రీ సి. ఆర్. కృష్ణమూర్తి, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పాతక్ తదితర అధికారులు పోలీసు దళాన్ని వెంటబెట్టుకొని వచ్చి ఈ ఇరువురు సైనికాధికారులలో ఒకరిని అరెస్టు చేసారు.

గౌహతిలో సైనికుల ప్రజలమధ్య కొట్లాట

గౌహతి, ఏప్రిల్ 14 (యు.ఎన్.ఐ)

సైనికులకు కొందరు పౌరులకుమధ్య నేడిక్కడ జరిగిన కొట్లాట ఫలితంగా గౌహతి నగరంలోని కొన్ని వాడలలో ఉద్రిక్త పరిస్థితి నెలకొనినది.

నేటి ఉదయం 6 గంటలప్పుడు సైనికాధికారి నడుపుతున్న జీపు ఒక స్త్రీని ఢీకొన్నది, వెంటనే పలువురు వ్రజలు ఆ జీపును చుట్టు ముట్టారు. కల్లోలిత ప్రాంతంలో పోలీసు కాపలా హెచ్చించారు.

హరిజనుల సమస్యల పరిశీలనకు కమిషన్

కేంద్ర ప్రభుత్వానికి డి. సంజీవయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 14 (పిటిఐ)

హరిజనుల సమస్యలను పరిశీలించి పరిష్కారం సూచించడానికై సుప్రీం కోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఉన్నతాధికార సంఘం నియమించాలని కాంగ్రెసే మాజీ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నేడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసారు.

డాక్టర్ అంబేద్కర్ 77వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనకు స్మారక చిహ్నంగా నెలకొల్పిన గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ సంజీవయ్య పై విధంగా సూచించారు.

దేశంలో కొన్ని ప్రాంతాలలో ఇటీవల హరిజనులపై జరుగుతున్న అత్యాచారాలను, దురాగతాలను ఆయన ఖండించారు.

స్వాతంత్ర్యం లభించిన 21 సంవత్సరాల తరువాతకూడా కొనసాగుతున్న ఈ ఘోరమైనవిచక్షణనుఅన్యాయాన్నీ, సాంఘిక దురాచారాన్ని కృతనిశ్చయంతో ప్రతిఘటించాలనీ డాక్టర్ మార్టిన్ లూథర్ ఆదుగుజాడలనుసరించి అహింసాయుతంగా పోరాటం సాగించాలని హరిజన కార్యకర్తలకు శ్రీ దామోదరం సంజీవయ్య విజ్ఞప్తి చేసారు.

కంచర్ల గ్రామంలో హరిజన యువకుని నిప్పుపెట్టి దగ్ధంచేసి హత్య చేసిన హంతకులపై చర్య గైకొనడంలో జాప్యంజరుగుతున్నందుకు, మృతుని కుటుంబానికి ఇంతవరకు ఎట్టి ఆర్థిక సహాయం అందచేయనందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని శ్రీ సంజీవయ్యనిశితంగా విమర్శించారు.

అల్పసంఖ్యాకవర్గాల సమాఖ్య పేరట నగరంలో ఒక సంస్థను నెలకొల్పినందుకు శ్రీ సంజీవయ్య హర్షం ప్రకటించారు, మత సామరస్య సాధనకృషిలో గాంధీజీ ఆత్మ బలిదానం చేసారని, ఈ మాత్రం లక్ష్యాన్ని సాధించడానికి దేశంలో ప్రతి వ్యక్తి కృషిచేయాలని శ్రీ సంజీవయ్య అన్నారు.

శాసనసభ్యుడు అహ్మద్ హుసేన్, మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘ సభ్యుడు శ్రీ బి. యమ్. రాజ్, పార్లమెంటు మాజీ సభ్యుడు శ్రీ నాగప్ప ప్రభృతులు, దేశానికి డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవను వివరించి ఆయనకు తోహ్ఫాలర్పించారు.

కరువుభత్యం బకాయాలు చెల్లించకపోతే మే 1వ తేదీ నుండి సహాయనిరాకరణ

ఉస్మానియాయూనివర్సిటీ అధ్యాపకుల హెచ్చరిక

హైదరాబాదు, ఏప్రిల్ 14(యుఎన్ఐ)

గత ఏప్రిల్ నుండి తమకు రావలసిన బకాయిలు చెల్లించకపోతే మే ఒకటో తేదీనుండి సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించగలమని అల్టిమేటమ్ ఇవ్వాలని ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకుల సంఘం నేడు నిర్ణయం గైకొన్నది

నేడిక్కడ జరిగిన అధ్యాపకసంఘ సర్వసభ్య సమావేశం ఈ నిర్ణయం గైకొన్నది, సహాయ నిరాకరణ విధానాన్ని వివరిస్తూతాము పరీక్షలలో అజమాయిషీ, సమాధాన పత్రాల పరిశీలన మానివేయడం, యూనివర్సిటీ స్వర్ణోత్సవాలను బాయ్‌కాట్ చేయడం అని తీర్మానంలో వివరించారు.

అధికారులతో సమావేశాలు జరపడానికి ఒక కమిటీని నియమించేందుకు కార్యవర్గానికి అధికారమిచ్చారు. కొన్ని శాఖలనిర్వాహణను ప్రభుత్వానికి అప్పగించాలన్న నిర్ణయాన్ని గర్హిస్తూ మరో తీర్మానం ఆమోదించారు.

యూనివర్సిటీ డిగ్రీకోర్సుల పరీక్షలు రేపటినుండి ప్రారంభం కాబోతున్నాయి. సుమారు రెండు మూడుమాసాలబకాయి కొనసాగుతాయి. యూనివర్సిటీ అధ్యాపకులు తమ నిర్ణయాన్ని లమలుపరిస్తే యూనివర్సిటీ పరీక్షలపైన తీవ్రమైన ప్రభావం పడగలదు.

1967 ఏప్రిల్ ఒకటినుండి రాష్ట్ర ప్రభుత్వ లేట్ ప్రకారం కరువుభత్యం చెల్లించాలని యూనివర్సిటీ అధ్యాపకులు కోరుతున్నారు. ఇటీవలవారు తమ కోర్కెలసాధనకై సామూహిక శెలవు కూడా పెట్టారు, యూనివర్సిటీముందు ప్రదర్శనకూడా జరిపారు.

యు.జి.సి. తృతీయప్రణాళిక స్కేళ్లను ఇవ్వడంలో జరుగుతున్న జాప్యాన్ని కూడా వారుతీవ్రంగా గర్హించారు. 1965 ఏప్రిల్ 1నుండి బకాయాలను జూన్‌లో చెల్లించాలని వారు కోరుతున్నారు.

ప్రొఫెసర్ ఆర్. వి. రాజగోపాల్ సమావేశంలో మాట్లాడుతూ సిబ్బందికి కరువుభత్యం ఇవ్వలేనప్పుడు యూనివర్సిటీని మూసివేయడం తప్పవేరు. ప్రత్యామ్నాయం లేదని అన్నారు.

వ్యయంకొంత తెలివిగా జరిగి ఉంటే ఈ పరిస్థితి ఉండేదికాదని ఆయన అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ రావాడ సత్యనారాయణ చర్చలుజరిపే అధికారాలు పరిశీలించడానికి ఒక ఉపసంఘం నియామకం కోసం ప్రయత్నించగా సమావేశం అందుకు అంగీకరించలేదు.

సంఘ కార్యవర్గం లేదు తిరిగి సమావేశమై అనుబంధకాలేజీల అధ్యాపకుల సహకారాన్ని అర్థిస్తూ తీర్మానించబోతున్నది.

యూనివర్సిటీ ప్రతినిధి ప్రకటన

అధ్యాపకులకు కరువుభత్యం బకాయాలు చెల్లించడానికి డబ్బులేదని, ప్రభుత్వం సహాయంచేస్తేతప్ప ఈ విషయంలో ఏం చెయ్యడానికిలేదని యూనివర్సిటీ ప్రతినిధి పి. టి. ఐ. విలేకరికి చెప్పారు.

పరిస్థితిని గమనించి ఎట్టి పరిణామాలకైనా ఎదుర్కోవడానికి యూనివర్సిటీ సిద్ధపడగలదని ఆయన అన్నారు.

పఠాన్‌కోట ఎక్స్‌ప్రెస్‌కు అగ్ని ప్రమాదం: ఏడుగురి మృతి

మరి 17 మందికి తీవ్రమైన గాయాలు

కలకత్తా, ఏప్రిల్ 14 (పిటిఐ)

పిల్దా—పఠాన్‌కోట్ ఎక్స్‌ప్రెస్ రైలు కోలోని మూడవతరగతి లోగికి నిప్పు అంటుకొన్న సంఘటనలో ఏడుగురు ప్రయాణికులు మరణించారు, మరి 17 మంది గాయపడ్డారు.

బికాకి—హజారీబాగ్ స్టేషన్ల మధ్య నిన్న సాయంత్రం ఈదుర్ఘటన సంభవించినది.

తూర్పురైల్వే అధికారులు జారీ చేసిన ప్రకటనలో ఈ క్రింది వివరాలున్నాయి, రైలుపట్టాలపక్క నలుగురి మృతదేహాలుపడిఉన్నాయి, మంటలవల్ల కాలిన గాయాలతో వారు క్రింది కి దూకి మరణించిఉండవచ్చు. గాయపడినవారిలో ఇద్దరు మెడికల్ వాన్‌లో చనిపోయారు, తదుపరి మరొకరు ఆసుపత్రిలో చనిపోయారు.

మృతుల కుటుంబాలకు 500 రూపాయల వంతున, గాయపడినవారికి 200 రూపాయలవంతున తక్షణ సహాయంగా అధికారులు మంజూరు చేశారు.

ప్రమాదకారణాలపై దర్యాప్తు జరుగుతున్నది.

హుగ్లీ నదిలో బోటుప్రమాదం

ఆరుగురు ప్రయాణికులు గల్లంతు

కలకత్తా, ఏప్రిల్ 14 (యు. ఎన్. ఐ.)

హుగ్లీ నదిలో జగదల్ మూడ వద్ద నేడు ఉదయం సంభవించిన బోటు ప్రమాదంలో ఆరుగురు మరణించినట్టు ఇక్కడికి సమాచారం అందినది

36మందినిపయనిస్తున్నబోటు వివాహమధ్యలో తలక్రిందులై మునిగిపోయినది.

నేటి రోజంతా పోలీసులు, వలంటీర్లు నదిలో గాలించి 9 మందిని మరణితంగా ఒడ్డుకు చేర్చారు. వారిలో ఐదుగురిని ఆసుపత్రిలో చేర్చారు. మిగిలిన వారిలో ఆరుగురుమినహా అందరూ ఈదుకొంటూ ఒడ్డుకు చేరారు.

ఈబోటు 24 పరగణాల జిల్లాలోని జగదల్ మండి హుగ్లీ జిల్లాలోని చంద్రనగర్ వెడుతుండగా బోటుకు ప్రమాదం సంభవించింది.

మేలిరకం వరిధాన్యం క్వింటాల్‌కు 3 రూపాయల బోనస్

ఏలూరు, ఏప్రిల్ 4 (పి. టి. ఐ.)

ఐ.ఆర్—8, జైమంగ్—1 వంటి అధిక ఫలసాయాల ఇచ్చే రకాల వరిధాన్యానికి క్వింటాల్‌కు మూడు రూపాయల వంతున బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినదని రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు ప్రకటించారు.

ఆరకాల ధాన్యాన్ని పండించడానికి ఖర్చు ఎక్కువనే కారణంగా క్వింటాల్‌కు ఐదురూపాయల వంతున బోనస్ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

అహమదాబాద్ నుండి ప్రధాని ఢిల్లీకి పయనం

అహమదాబాద్, ఏప్రిల్ 14

అహమదాబాద్‌లో ఒకరోజు గడిపి నేటి ఉదయం ప్రధాని ఇందిరాగాంధీ ఢిల్లీకి వెళ్లారు. గవర్నర్, ముఖ్యమంత్రి ప్రభృతులు వీడ్కోలుచెప్పారు.

ఇజ్రాయిల్ జోర్డాన్ బలాల కాల్పులు

యెరూసలేమ్, ఏప్రిల్ 14 (యు. పి. ఐ)

ఇజ్రాయిల్, జోర్డాన్ బలాలు శేషు జోర్డానది ఇరువైపులనుండి కాల్పులు జరుపుకొన్నాయి. ఆస్తి నష్టం గురించిన వివరాలు అందలేదు.

వారు, ఏప్రిల్ 19వ తేదీన
నాసిక్-ఘూలియా-మాలేగాంవ్
లలో నూతన బ్రాంచీలు ప్రారంభిస్తున్నారని
సంతోషపూర్వకంగా ప్రకటిస్తున్నారు
దిగువ తెలిపిన పూళ్లకు డెయిలీ పార్సిల్ సర్వీస్ గల
మహారాష్ట్ర, అహమద్ నగర్, బారంగాబాద్, బాంబె, బార్సి, గంధీగాంవ్, ఇచల్ కరంజి, ఇస్లాంపూర్, జైసింగ్‌పూర్, కగల్, కరడ్, కొల్హాపూర్, కిర్లోస్కర్ వాడి, మాధవనగర్, మీరజ్, ఒగలెవాడి, పండర్‌పూర్, పింపరి, పూనా, సంగ్లి, సంగోల, సావంత్ వాడి, షోలాపూర్, తాస్‌గామ్, హావేరి, హరిహర్, హుబ్లీ, ఇల్కల్, ఇచంలంజి, జలగాంవ్, మహాగపూర్, నిపాణి, రత్నగిరి, రామ్‌దుర్గ్, సవలెశ్వర్, తలగేశ్వర్, తుమ్‌కూర్, గోవా, హుబ్బల్లి, మడగావ్, పణజీమ్, పొండా, వాస్కోడిగామా, మద్రాసు, మద్రాసు, ఆంధ్ర, హైదరాబాద్, సికిందరాబాద్, సనత్‌నగర్
బేగంబజార్ చాపల బజారు వెనుక, హైదరాబాద్
ఫోన్: 46168
రాజీగంజ్ చౌరస్తా, సికిందరాబాద్
కెనరా బ్యాంకు ఎదుట, ఫతేనగర్ రోడ్, సనత్‌నగర్
GPT
త్వరలో పహాడీషరీఫ్ నగర్, గుల్బర్గా, విజయవాడ, గుంటూరులలో కూడా బ్రాంచీలు ప్రారంభిస్తున్నాము
ఘాస్టే అండ్ పాటిల్
(ట్రాన్స్‌పోర్టర్స్) ప్రై. లి.
రిజిస్టర్డ్ కార్యాలయం కొల్హాపూర్

కె. ఎల్. రావుపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఆరోపణలు

భోపాల్, ఏప్రిల్ 14 పి.టి.ఐ.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. యల్. రావు మార్గదర్శకత్వంలో నర్మదా నదీజలాల వివాదంపై ప్రజాభిప్రాయసేకరణ జరుపుతుండగా జరుగుతున్న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీగోవింద నారాయణ్ సింగ్ నేడిక్కడ ఒక ప్రకటన వెలువరుస్తూ అందులో ఆరోపించారు.

న్యాయ పక్షాలపట్ల ఆయనకు ఏ మాత్రం గౌరవభావం లేకుండటం శోచనీయం అని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్‌కు కాబలసిన నర్మదా నదీ జలాల పాటాలవిషయంలో డాక్టర్ రావు ద్రోహం తలపెట్టారని ఆయన విమర్శించారు. అసలు రాష్ట్రం అనవసరాల అంచనాల సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చలు కొనసాగించడానికిగల ప్రాతిపదికే అప్రాతిపదిక విషయమే అవ్యాయం జరిగితే ఇక చర్చించే దేముంటుందని ఆయన అన్నారు.

సుమారుగా పేజీల ప్రకటనలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి నర్మదా నదిజలాతమ రాష్ట్రానికిగల హక్కులను వివరించారు.

కేంద్రం మధ్యవర్తిత్వం వహించగలదంటూనే డాక్టర్ రావు గుజరాత్‌కు అనుకూలంగా వాదిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఏప్రిల్ 11 నాటి సమావేశంలో మధ్యప్రదేశ్ అధికారులు ఆవేశంలోకి వచ్చారని బల్లగుద్దారని చెప్పడం నేవలం కట్టుకథ అని ఆయన అన్నారు.

పోలీస్ బందోబస్తుతో యూనివర్సిటీ పరీక్షలు

ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షలు వాయిదా పడి చివరకు నేడు ప్రారంభ మౌతున్నాయి. పోస్టుగ్రాడ్యుయేట్ తరగతుల పరీక్షలు మే నెల 6వ తేదీన ప్రారంభమౌతాయి.

పరీక్షలను మరి కొంత కాలం వాయిదా వేయవలసినదిగా విద్యార్థులలోని ఒక వర్గం గట్టిగా పట్టుపడుతున్నప్పటికి విద్యార్థుల భావి ప్రయోజనాల దృష్ట్యా పరీక్షలను ఇక ఎంతమాత్రం వాయిదా వేయరాదని భావించి యూనివర్సిటీ అధికారులు నిర్ణీత తేదీ పరీక్షలు ప్రారంభించాలనే నిర్ణయానికి వచ్చారు.

పరీక్షలను వాయిదా వేయించాలని కొందరు రాజకీయ వేత్తలు ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్న దృష్టా యీ సంవత్సరం పరీక్షలకు ప్రత్యేక ప్రాధాన్యం వచ్చింది.

సమ్మెలు, ఆందోళనలవల్ల, విద్యార్థులలోని రెండు వర్గాల మధ్య ఘర్షణలు చివరకు ఒక విద్యార్థిని కత్తితో చెప్పి నిలబెట్ (పాఠ్యప్రణాళిక) పూర్తి చేసినప్పటికి విద్యార్థులు పాఠాలన్నిటిని అర్థంచేసుకోలేకపోయారని, అందువల్ల పరీక్షలకు చదువుకోవడానికి ఇంకా వ్యవధికావాలని పరీక్షలు వాయిదా వేయాలని కోరే విద్యార్థులు వాదిస్తున్నారు

అధికారులకు పరీక్షలు వాయిదా వేయడంకన్నా గత్యంతరం లేదని విద్యార్థి వాయకులు యీ అభ్యసాధనకు శక్తివంచనలేకుండా కృషి చేస్తున్నారని ఒక ఇంజనీరింగ్ విద్యార్థి అన్నారు.

పరీక్షలు ఎప్పటినుండి జరగాలనేది నిర్ణయించడంలో మేము అధికారులకు నిలబెట్టుకోవాలని విద్యార్థి నాయకులు కృతనిశ్చయంతో పనిచేస్తున్నారనడంలో సందేహంలేదు. పోస్టుగ్రాడ్యుయేట్ పరీక్షలను గూర్చి సాంఘిక శాస్త్ర విభాగం డీన్‌కు విద్యార్థి వర్గం ఒక లేఖ వ్రాసినది. ఈ లేఖను నోటీస్ బోర్డులో పెట్టారు. పరీక్షలు వాయిదా వైపు ఒకటి రెండు రోజులలో ప్రత్యేకపద్ధతి కనుగుణ్యాన్ని ద్వారా సమాధానం ఇవ్వాలని ఆలేఖలో తుది హెచ్చరికగా ధృఢంగా చేటట్టు వ్రాసారు.

అయితే విద్యార్థులలో అధికాంశ్యాకులు పరీక్షలను ఇప్పటికే నెలరోజుల పాటు వాయిదా వేయడాన్ని నిందిస్తున్నారు పరీక్షలు వాయిదా వేయాలని వచ్చే విజ్ఞప్తులేవి వినపడ్డని యూనివర్సిటీ సైన్స్ కాలేజి విద్యార్థులు అధికారులను కోరినట్టు తెలుస్తున్నది.

యూనివర్సిటీ పరీక్షలలో ఒక తరగతి పరీక్ష వాయిదా వేసిన పక్షంలో మరొకటి చొప్పున వాయిదా వేసుకుంటూ పోవలసి రావచ్చునని చివరకు పరీక్షాకార్యక్రమం, వచ్చే విద్యాసంవత్సరంలోకళాశాలలుతెరవడంతిరిగిపాఠాలు ప్రారంభించడం దగ్గర నుండి మొత్తం కార్యక్రమం దెబ్బతిని పోతుందని అందువల్ల పరీక్షలను వాయిదా వేయడం ఇక ఎంత మాత్రం శ్రేయస్కరం కాదని కారులు నిర్ణయానికి వచ్చారు. పరీక్షాపత్రాలు సత్వరం దిద్దడంచడానికి సరిగ్గా పరీక్షాఫలితాలు ప్రకటించడానికి తద్వారా విద్యార్థులకు నూతన ఉద్యోగావకాశాలు, ఉన్నత విద్యావకాశాలు దెబ్బతినకుండా చూడటానికి కూడా అధికారులు చర్యలు గైకొన్నారు.

విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చి దిద్దే బాధ్యత అధ్యాపకులకే వదలివేసి రాజకీయ వేత్తలు యూనివర్సిటీ వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదు. అప్పుడే యూనివర్సిటీ విద్యా ప్రమాణాలు పెరుగుతాయి.

కందనాతి చెన్నారెడ్డి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

పూర్తి

పూర్తవగా యూనివర్సిటీని మూడు రోజులపాటు మూసివేయడంవంటి సంఘటనల ఫలితంగా యూనివర్సిటీ పని తీరు రోజు అలసంధ్యత్వపోవడం పాఠాలు పూర్తి కాకపోవడంతోమార్చి రెండవవారంలోపే ప్రారంభం కావలసిన యీ పరీక్షలను నేటి వరకు వాయిదా వేయవలసి వచ్చినది.

సుమారు 24 వేల మంది విద్యార్థులు మెట్రిక్యులేషన్ పరీక్షలకు అర్హులు నిన్న తనిఖీ చేసారు. నగరంలోని 22 కళాశాలలలో 13 వేలమంది పరీక్షలకు హాజరౌతున్నారు. జిల్లాలలోని 20 కళాశాలల నుండి 11 వేల మంది పరీక్ష ఇస్తున్నారు.

పోలీస్ కాపలా

ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్రలో ఏమాత్రం తొలి సారిగా కళాశాల ఆవరణలోనికి పోలీసులను ప్రవేశించనీయవలసినదిగా వివిధ కళాశాలల ప్రిన్సిపాలులకు ఉత్తర్వులు జారీ చేసారు. పరీక్షలు సాఫీగా జరిగే [illegible] ఇన్విజిలేటర్లు కాలేజీలకు వెళ్ళేటప్పుడు ఇళ్ళకుతిరిగి వెళ్ళేటప్పుడు వారికి రక్షణ ఇవ్వించడానికి యీ విధంగా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయించారు.

పరీక్షలను వాయిదావేయాలని నిర్ణయం గైకొనని సమయంలో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాలని హెచ్చరిస్తూ ఎవరో అజ్ఞాత వ్యక్తులు రోజూఫోనులు చేస్తున్నారని, తన్నివారి పరిస్థితులలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని యూనివర్సిటీ ఉన్నతాధికారి ఒకరు అన్నారు. కాపీ చేస్తున్న విద్యార్థులను పట్టుకున్న ఇన్విజిలేటర్లను ఇదివరలో విద్యార్థులు కొట్టిన సంఘటనలను ఉదహరిస్తూ. "వారికికూడా మనం భద్రత కల్పించాలి కదండీ" అన్నారు.

ఇంతకు మున్నెన్నడూ యూనివర్సిటీలో పరిస్థితులు యీ విధంగాలేవు. ఉన్నతపాఠశాలలలో విద్యార్థులనుబెత్తాలతో కొట్టరాదని నిషేధించినప్పటి నుండి విద్యార్థులు కర్రవిశృంఖలరాహిత్యం పెరిగిపోయినదని కొందరు తీవ్రవాదులు భావిస్తున్నారు. చిన్న తనంలో విద్యార్థులకు పదలవాట్లుకాకపోతేఇలాంటిచిక్కులేవస్తాయని, పాఠశాల స్థాయిలో కాపీలు చేయడానికి అలవాటుపడిన విద్యార్థులు కళాశాల స్థాయిలో మోసాలు కూడా చేస్తున్నారని వారంటున్నారు. అధ్యాపకులు పరీక్షల హాలులో కరుకుగా ఉంటే విద్యార్థులు పరీక్షలపట్ల అశ్రద్ధగా ఉంటున్నారు.

తీవ్రమైన రోగాలకు చికిత్స కూడా గట్టిగానే ఉండాలి. పరీక్షలు ఇంకా వాయిదా వేసిన పక్షంలో విద్యార్థుల భవిష్యత్తు మరీ దెబ్బతింటుందని యూనివర్సిటీ అధ్యాపకులు ఒకరన్నారు. స్వప్రయోజనాలతో విద్యార్థులను పురిగొల్పి యూనివర్సిటీ పరిపాలన పైన మమ్మల్ని ప్రభావ కోసం కొందరు రాజకీయ వేత్తలు ప్రాకులాడుతున్నారు వారు విద్యార్థులను నిర్హేతుకంగా తప్పుదారి పట్టిస్తున్నారు ఇదంతా ఎక్కడికి దారి తీస్తుందో తెలియకుండా ఉన్నదని ఆయన అన్నారు.

ఫిబ్రవరి 28వ తేదీనుండి యూనివర్సిటీని రోజు పక్షం రోజులపాటు మూసివేయవలసి వచ్చినదని ఉస్మానియా విశ్వవిద్యాలయం వర్గాలు తెలిపినవి. ఇప్పటికే పరిస్థితి అదుపుతప్పి పోతుందని ఆందోళన కలిగినదని ఆయన అన్నారు.

ఆహారవిధానంలో లోపాలపై ఢిల్లీ సదస్సులో విమర్శలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (యు.ఎన్.ఐ)

ప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార విధానంలో లోపాలనుగురించి నేడు ఇక్కడ కొందరు ప్రముఖులు ప్రసంగించిన సమావేశంలో విమర్శలుజరిగాయి.

కేంద్రవ్యవసాయశాఖమంత్రి గోవింద మీనన్ ప్రసంగిస్తూ ప్రభుత్వ విధానాన్ని సమర్థించారు.

పార్టిక్యూలర్ట్ విధానంలో లోపాలుకలవని ఆహార కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కె. టి. చండీ అన్నారు. ఆహార నిధానాన్ని శ్రీయుతులు ఎస్. ఎమ్. జోషీ, వి. కె. కృష్ణమీనన్, ఎ.పి.జైన్ సంబంధ్రపాదీ ప్రభృతులు విమర్శించారు.

పంచాంగం

సోమవారం, ఏప్రిల్ 15

స్వస్తిశ్రీ చాంద్రమాన కీలక నామ సంవత్సర చైత్ర శుక్ల తదియ రాత్రి గం.11-50 నిల వరకు. తదుపరి చవితి విశాఖ సాయంత్రం 3-40 నిల వరకు తరువాతఅనూరాధ. వర్జ్యం రాత్రి గం. 7-16 నిల నుండి 8-41 నిల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము. ఉదయం కొత్తవ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్వీకృతులేవకు [illegible] శుభము.

మధ్యాహ్నం సాయం సమములు వ్యాపార సంబంధ విషయములకూ సంగీత, నాటక, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వీకృతులే వస్త్రకూ, బహిరంగ సభలకూ శుభము.

[illegible] మంచి ఇంగారి [illegible] పొర్లిధి పొచ్చును. నూనెలు, నూనె గింజలు, ప్రత్తి జనవరి యథాతథముగా నుండును.

చాదర్ ఘాట్ వంతెనపై తరచు కనిపించే జనసమ్మర్ద దృశ్యం

ట్రాఫిక్ రద్దీకి పేరు మోసిన చాదర్ ఘాట్ బ్రిడ్జి

నగరంలో ట్రాఫిక్ రద్దీకి పేరుమోసిన ప్రాంతాలలో ఒకటి మూసీనదిపై గల చాదర్ ఘాట్ బ్రిడ్జి. నగరానికి ఆగ్నేయంగా ఉన్న కొత్త కాలనీలను, ఉత్తర దిక్కున ఉన్న ఆఫీసులు, వ్యాపార సంస్థలను కలిపే మార్గం మధ్యన ఉన్న కీలక వంతెన ఇది.

సమ్మర్దం ఎక్కువగా ఉండే సమయంలో పాదచారులు ముందుకుపోలేనంత బండ్ల, మనుషుల పోటీ యాతనలతో అడుగు పడడం కష్టమవుతుంది.

ఈ మధ్యఒకసారి ఉదయం 9-15 నుండి ఒక గంటసేపు వంతెన దగ్గర నిలబడి గమనించిన వివరాలివి: ఒకగంటలో ఈ వంతెన మీదుగా 5706 బండ్లు నడిచాయి. ఇందులో 4412 సైకిళ్ళు, 955రిక్షాలు, 218 మోటారు సైకిళ్ళు, స్కూటర్లు, ఇక కార్లుగాని, ట్రక్కులు లారీలుగాని లెక్కవేసే 204 వరకు ఉంటాయి. ఇందులో 118 ఎద్దులబండ్లు కూడా ఉన్నాయి.

ఎంత వేగంగా పోయే కారైనా ఆ కాస్త మార్గంలో దున్నపోతుల బండి కంటె ముందేమీ పోలేదు. సగటున లెక్కవేసిచూస్తే ఈ సమయంలో గంటకు 7.8కిలో మీటర్లకంటె బండ్లు ఎక్కువ వేగంతో కదలలేవు.

జాతీయ రహదారి మార్గంలో ఉండటం మూలానేమి, కొత్త కొత్త కాలనీలకు, పెద్ద పరిశ్రమలకు వెళ్ళే మార్గంలో వంతెన చాదర్ ఘాట్ బ్రిడ్జికి చాలా ప్రాముఖ్యం ఉన్నదని అంతా అంగీకరిస్తారు.

ఈ వంతెన మీదుగా రోజూ సిటీ బస్సులు 730 సార్లు, డిస్ట్రిక్ట్ బస్సులు 118 సార్లు తిరుగుతాయంటే ఇది ఎటువంటి స్థానంలో ఉన్నదో సులభంగా ఊహించవచ్చు.

ఆర్. శ్రీనివాసన్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉండటానికి కారణం ఏమిటంటే ఈ బ్రిడ్జి రోడ్డు వెడల్పు కేవలం 24 అడుగులు

ఇది వెడల్పు చేయడం అత్యంత అవశ్యకమని అంతా అంగీకరిస్తారు ఐతేచేసే దెవ్వరు? ఇదిసమస్య.

కార్పొరేషన్ వారు ఇది తమ పని కాదంటున్నారు. వంతెన పి. డబ్ల్యు. డి. వారి సొత్తు. కనుక వారే చెయ్యాలి, అని కార్పొరేషన్ వారన.పి.డబ్ల్యు.డి. వారు ఇది కాదనడం లేదు. నిజమే,వారి సొత్తే. మరి కాగుసేయడానికి డబ్బు లేదన్నది వారి సాకు.

నాలుగవ నిజామ్‌నవాబు సికందర్ జా ఈ వంతెనను 1888 లో నిర్మించాడు. మూసీనదిపై రెండున్నర మైళ్ళ ప్రాంతంలో నిర్మించిన నాలుగు వంతెనలలో ఇది ఒకటి దీని పొడవు 900 అడుగులు. రెండు వైపులా ఆరు అడుగుల కాలిబాట కాకుండా 24 అడుగుల వెడల్పు రోడ్డు ఉన్నది. 1908 మూసీ వరదలలో ఈ వంతెన రెండు కొసలలోనూ ఉండిన ప్రక్క గోడలు కొట్టుకు పోయాయి.

ఈ వంతెనను నూరుఅడుగుల వెడల్పు రోడ్డుగా, ప్రక్కన కాలిబాటలతో నిర్మిస్తే సమస్య పరిష్కార మౌతుంది. ఇతే దీనికి ఖర్చుక్రింద 36 లక్షల రూపాయలు కావలసిఉంటుంది. ఏదైనా ఒక మహా ప్రమాదం జరిగి తేగానా ఈ వంతెన బాగుపడదని స్థానికులు అనడం తరుచు వింటుంటాము. విసుగుదల కొద్దీ చెప్పే ఈ మాట నిజం కాక మునుపే రాష్ట్ర ప్రభుత్వం మేల్కొంటుందేమో చేచి చూద్దాము.

వర్ధమాన దేశాల శాస్త్రజ్ఞుల వలస నివారణకు అంతర్జాతీయ కార్యక్రమం

న్యూయార్కు, ఏప్రిల్ 14

వర్ధమాన దేశాల నుంచి నిపుణుల వలసను నివారించడానికి ఒక కొత్త రకం అంతర్జాతీయ శాస్త్ర సహకారం తోడ్పడగలదని ముగ్గురు ప్రముఖశాస్త్రవేత్తలు సూచించారు.

వర్ధమాన దేశాలలో వివిధ రంగాలలో ప్రత్యేక శిక్షణ పొందిన నిపుణులు ఉద్యోగాలు దొరుకుతాయన్న కారణంతో పురోగామి దేశాలకు వెళ్ళి అక్కడే ఉండిపోతున్నారని, ఫలితంగా ఈ వర్ధమాన దేశాలలో సుశిక్షితులైన నిపుణుల కొరత ఏర్పడుతున్నదని ఈ దేశాలవారు ఇటీవల కొంతకాలంగా ఫిర్యాదు చేస్తున్నారు.

ప్రొఫెసర్ కార్లోస్ లాగాస్ (బ్రెజిల్), ప్రొఫెసర్ కెరోల్ విల్సన్ (అమెరికా), ప్రొఫెసర్ అలెగ్జాండర్ కెనాన్ (ఇజ్రాయెల్) ఈ ముగ్గురూ ఈ సమస్యను గురించి పరిశీలించారు. దీర్ఘకాలం తమతమ రంగాలకు సంబంధించిన ప్రముఖ పరిశోధన కేంద్రాలకు దూరంగా ఉండిపోతే వాటి కాజా పరిణామాలు సమసు తెలియకుండా పోతాయన్నభయం ఇలా ఈనిపుణులవలసకు ప్రధాన కారణమని వీరు తేల్చారు. వీరు ముగ్గురూ బుధవారంనాడు అన్యరాజ్య సమితి కార్యాలయం వద్ద పత్రికల వారితో మాట్లాడుతూ యూనివర్శిటీలలో పాఠక ఉద్యోగాలు, అంతర్జాతీయ పరిశోధన పథకాలు వంటి వాటి ద్వారా ఈ వలసను నివారించవచ్చునని వీరు సూచించారు

వర్ధమాన దేశాల శాస్త్రజ్ఞులు ఏటా మూడు నెలలపాటు ఏ అమెరికన్ యూనివర్సిటీలోనో లేక పశ్చిమదేశాలలో పనిచేసి మిగతా తొమ్మిది నెలలు స్వదేశంలో పనిచేసేలాటుచేసి నట్టయితే బాగుంటుందనీ, అమెరికన్, కెనడా యూనివర్సిటీల ఇట్లా ఏటా రెండు, మూడువందలమందికి అవకాశం కల్పించవచ్చునని ప్రొఫెసర్ విల్సన్ అంచనా వేస్తున్నారు.

కొన్ని దేశాలలో మానవకోటికి అవసరమైన ప్రత్యేక పరిశోధనలకు సహజ సిద్ధమైన అవకాశాలున్నాయనీ, కేరళ రాష్ట్రం (ఇండియా లోమారువుల మీద సహజ రేడియో ధార్మికశక్తి దీర్ఘకాలిక ప్రభావాలను పరిశీలించటానికి గల అవకాశం వారోలో ఒకటని ప్రొఫెసర్ లాగాస్ చెప్పారు.

ఈ ప్రతిపాదనలు రూపొందించి, ప్రత్యేక బృందానికి ఈయన అధ్యక్షులు ఇటువంటి పథకాలలోవర్ధమాన సంబన్న దేశాల శాస్త్రజ్ఞులు కలసి పనిచేయవచ్చునని ఈయన సూచించారు.

అభివృద్ధి సైన్సు సెక్షాలజీల ఉపయోగం గురించిన సమితి సలహాసంఘానికి వీరు త్వరలో తమ నివేదిక అందజేస్తారు. సమితి సలహా సంఘంలో 60 మంది సభ్యులున్నారు.

ఈ సహకార కార్యక్రమానికి ఏటా ఆరు లక్షల డాలర్ల ఖర్చుఅవుతుందని ప్రొఫెసర్ విల్సన్ అంచనావేశారు.

వారం పదిరోజులలో వియత్నామ్ చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (పి. టి. ఐ)

వియత్నామ్ శాంతిపాధనకృషి తొలి సారిగా చర్చలు ప్రారంభించే స్థలం గురించి అమెరికా హనోయ్‌ల మధ్య రెండు మూడు రోజులలో అంగీకారం కుదురుతుందని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

ఈ తర్వాత మరో వారం రోజులలో అసలు చర్చలు ప్రారంభమవుతాయని వారు భావిస్తున్నారు.

భారతప్రభుత్వం ఇటు అమెరికాతోనూ, అటు ఉత్తర వియత్నామ్‌తోనూ ఎప్పటికప్పుడు సంప్రదింపులు నెరపుకుంటూ ఈవిషయంలో సంప్రతింపులు జరుపుతూ నేఉన్నదని ఒక ఉన్నతాధికారి నేడు ఇక్కడ చెప్పారు.

ఢిల్లీలో అమెరికా ప్రధానదౌత్యాధికారి నేడు విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ విలియమ్, కౌల్‌ను కలిసి కొంతసేపు చర్చలు జరిపారు.

హిందుస్థాన్ విమాన నిర్మాణ సంస్థ లాకౌట్ తొలగింపు

బెంగుళూరు, ఏప్రిల్ 14 (యు.యన్.ఐ)

హిందుస్థాన్ విమాన నిర్మాణ సంస్థ మేనేజ్‌మెంటుకు కార్మికులకు మధ్య రాజీకుదిరిన ఫలితంగా సోమవారంనుండి లాకౌట్ తొలగిస్తున్నట్టుమేనేజ్‌మెంట్ ప్రకటించినది.

కార్మికుల ఎమర్జెన్సీ సాధనకై సమ్మెకు పూనుకున్నందున మేనేజ్‌మెంట్ ఏప్రిల్ 4 వ తేదీన లాకౌట్ ప్రకటించినది.

మొగల్ గార్డెన్స్ నిర్వహణ ఖర్చు సాలుకు 10లక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (యు. ఎన్. ఐ)

రాష్ట్రపతి భవన్‌లోని మొగల్ గార్డెన్స్ సక్రమనిర్వహణకు 178 మంది తోటమాలీలు పనిచేస్తున్నారు వారికి సాలుకు జీతాల క్రింద 121500 రూపాయలు చెల్లిస్తున్నారు.

రాష్ట్రపతిభవన్‌లో సి.సి.పి డబ్ల్యు కార్యాలయంలో 260 మంది పని చేస్తున్నారు, వారి జీతాల క్రింద 6 లక్షల 64వేల రూపాయలు ఇస్తున్నారు.

గుమాస్తాలు ఇంజనీరింగ్ సిబ్బంది కాక ఒకసినిమా ఆపరేటర్. ఇద్దరు కాంపేమ్రీలు, 6మంది వడ్రంగిపనివారు ముగ్గురు పెయింటర్లు 6రిమంది పైలెట్లు 5మంది స్టెనోలు 31మంది కళాసీలు 64 మంది బేల్దార్లు 20మంది వైర్ మెన్లు 10 మందిఅన్నమాపకదళం సిబ్బంది ఈ కార్యాలయంలో పనిచేస్తున్నారు

చంద్రగ్రహణం మన దేశంలో కనిపించ లేదని వివరణ

మద్రాసు, ఏప్రిల్ 14 (యు.ఎన్.ఐ)

నేటి చంద్రగ్రహణం మనదేశంలో కనిపించలేదని మీనంబాకం అబ్జర్వేటరీ వాతావరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎ. రామశాస్త్రి నేడుఇక్కడ తెలియజేసారు సంపూర్ణ చంద్రగ్రహణం మొదలు కావడం యూరప్‌లోనూ, ఆఫ్రికాలోని విస్తృత ప్రాంతాలలోనూ, అట్లాంటిక్ సముద్రప్రాంతాలలోనూ, ఉత్తర, దక్షిణ అమెరికాలలోనూ, పసిఫిక్ సముద్రంలోని కొన్నిప్రాంతాలలోనూ, న్యూజిలాండ్, అంటార్కిటిక్ దేశాలలోనూ కనిపించినదని డాక్టర్ శాస్త్రి చెప్పారు గ్రహణం భారతకాలమానం ప్రకారం 9గంటల 52 నిమిషాలకుపట్టి 10గంటల 42.8 నిమిషాలకు విడిచినది

మే 14 నుంచి 24 వరకూ లండన్‌లో జరిగే అంతర్జాతీయ యంత్రపరికరాల ప్రదర్శనలో ఈ కొత్త యంత్రాన్ని చూపిస్తారు. దీని పేరు హోవర్ పాలెట్ అయిదు టన్నులలోపు బరువు సామాన్లను దీని సహాయంతో సులభంగా ఎటు కదిపితే అటు ఒక మనిషి ఎత్తవచ్చు.

కొరియాకు బ్రిటిష్ నూలు యంత్రాలు

లండన్, ఏప్రిల్ 14

55 లక్షల పౌండ్లఖరీదుచేసే బ్రిటిష్ నూలుయంత్రాలను కొరియా కు సప్లయ్ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన కంట్రాక్టుల మీద సంతకాలు జరిగినవి. కొరియాలోని ఏడు నూలు మిల్లులకు ఉపయోగపడుతవి ఈ యంత్రాలు 1,28,000 కదుళ్లు అదనంగా 3,40,00,000 పౌండ్ల నూలు తయారుచేస్తవి. వీటిలో సా.4000000 డేపేయం యంత్రాలను ఎట్టాటన్‌లోని ప్లాట్ బ్రదర్స్ లిమిటెడ్ సప్లయ్ చేస్తుంది.

లూథర్‌కింగ్ మృతి పట్ల అయూబ్ సంతాపం

వాషింగ్టన్, ఏప్రిల్ 14 (పి.పి)

మార్టిన్ లూథర్ కింగ్ అమానుష హత్య జరగడంపట్ల పాకిస్తాన్ జనరల్ అయూబ్ ఖాన్ పాకిస్తాన్ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ఖాన్ లూథర్ కింగ్ సతీమణికి సందేశం పంపించారు ఈ అమానుష హత్యను నాగరికులైన ప్రతివారు ఖండిస్తారని అయూబ్ తన సందేశంలో పేర్కొన్నారు.

"అంతర్వాహిని" గ్రంథావిష్కరణ

హైదరాబాద్, ఏప్రిల్ 14

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ హాలులో ఈ నెల 9వ తేదీ సాయంత్రం 7 గంటలకు నవ్య సాహితీ సమితి ప్రచురించిన నవలిక, శ్రీ ఇల్వాపురపు రామచంద్రం వ్రాసిన "అంతర్వాహిని" శ్రీ దామోదరం సంజీవయ్య ఆవిష్కరించారు. సమితి అధ్యక్షుల శ్రీ పి. వి రాఘవరావు సభికులకు స్వాగతం చెప్పి, సమితి కార్యకలాపాలు వివరించారు శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ రచయితలు నిరంకుశులనీ, నిర్భయంగావ్రాయడము నేర్వాలనీ, నేటి దేశపరిస్థితులకు నిర్మాణాత్మక పరిష్కార మార్గాలు సూచిస్తూ పాఠకుల్ని చైతన్యవంతులను చేయవలసినవారు. నేటి యువతరం లో పెచ్చుపెరుగుతున్న ప్రమాణలేమి ఏ విధంగా తప్పు మార్గము పట్టగలదో రచయితలు ఆలోచించాలి అని ఆయన అన్నారు. బహుమతి పొందినందుకు శ్రీ రామచంద్రంను అభినందించుతూ, రచయితలు, అవరోధాలు మితులు లేకప్పుడే స్వేచ్ఛాయత మార్గంలోనే ఉత్తమ సాహిత్యాన్ని సృష్టించగలరని అన్నారు.

శ్రీ అరిపిరాల విశ్వం, "అంతర్వాహిని"నవలికలోని కథా పాఠాలాంశం వివరించి, రచయిత శిల్పం రచనారీతి కొంగ్రొత్త తలలో రాణించినదనిఅన్నారు. శ్రీ పోతుకూచి సాంబశివరావు వందన సమర్పణ చేశారు.

బరువులనెత్తే కొత్త యంత్రం

లండన్, ఏప్రిల్ 14

కర్మాగారాలలోనూ, వార్ ఫీల్డులోనూ బరువయిన సామాన్లు ఎత్తడానికి ఉపయోగపడే కొత్త యంత్రాన్ని హోవర్ క్రాఫ్ట్ పద్ధతిలో బ్రిటిష్ హోవర్ క్రాఫ్ట్ కార్పొరేషన్ నిర్మించేసినది.

మసానీకి స్వతంత్ర పార్టీ పార్లమెంటరీ బోర్డు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (పి.టి.ఐ)

పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యత్వాన్ని వదలుకొనవద్దని శ్రీ ఎమ్. ఆర్. మసానీని కోరాలని స్వతంత్ర పార్టీ పార్లమెంటరీ బోర్డు నేడు నిశ్చయించినది.

గుజరాత్‌నుండి రాజ్యసభకు సభ్యత్వం కోసం పోటీ చేయవలసిన అభ్యర్థుల ఎంపిక వ్యవహారంలో పేచీ కారణంగా బోర్డు సభ్యత్వానికి శ్రీ మసానీ రాజీనామా ఇచ్చారు.

పార్లమెంటరీ బోర్డు నేడు ఐదు గంటలసేపు సమావేశమై పార్టీని ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి చర్చలు జరిపినది.

సత్వర అభివృద్ధికి తోడ్పడుతున్న బొకారో కర్మాగారం

బ్రాగా అభివృద్ధిచెందిన ఉక్కు పరిశ్రమలో అధిక అనుభవంగలసోవియట్ నిపుణులతో కలసి పనిచేయడం వల్ల భారతీయ ఇంజనీర్ల సాంకేతిక విజ్ఞాన స్థాయి తప్పకుండా పెరుగుతుందని బొకారో స్టీల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. ఎమ్. జార్జి ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణంలో సోవియట్ నిపుణులు పాల్గొన డాన్ని గురించి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ శ్రీ జార్జి అనియం చెప్పారు.

బొకారోలో సోవియట్ సహకారంపై మీ అభిప్రాయం ఏమిటని అడుగగా "భారత పరిశ్రమకు గట్టి పునాదిని నిర్మించడానికి అది మరింత సహాయపడుతుంది. దాని నుంచి మనం ఇంకా ఎక్కువ అభివృద్ధి చెందవచ్చు" అన్నారు శ్రీ జార్జి.

భిలాయ్ ఉక్కు కర్మాగార నిర్మాణంలో సోవియట్ యూనియన్ మనకు తోడ్పడింది. ఆ తరువాత దాని ఉత్పాదక శక్తిని అధికం చేయడానికిసహాయం చేసింది. భిలాయ్ ఉక్కు కర్మాగారం చాలా చక్కగా పనిచేస్తోంది అన్నారాయన

"భిలాయ్ తరువాత బొకారోకర్మాగార నిర్మాణం ప్రారంభించే మధ్య కాలంలో ప్రధాన పరిశ్రమకు సంబంధించిన పథకాలు కొన్నినిర్మించబడ్డాయి రాంచీ, దుర్గాపూర్‌లలో యంత్ర నిర్మాణ పరిశ్రమను, భారీ యంత్ర నిర్మాణ నిర్మాణాగారాన్ని, గనితవ్వకపు యంత్ర నిర్మాణ కర్మాగారాన్ని వేల కొల్పడంలో సోవియట్ యూనియన్ మనకు సహాయం చేసింది, ఇవి మనవిద్యుదుత్పాదకశక్తి పెరగడానికిభారీవిద్యుత్ పరిశ్రమను వేలకొల్పడానికి తోడ్పడ్డాయి.అంతేగాక చమురు పరిశ్రమలో కూడా సోవియట్ యూనియన్ మనకు సహాయం చేసింది. ఇవన్నీకూడ ప్రధాన పరిశ్రమలే" అన్నారాయన.

సోవియట్ ఆర్థిక, సాంకేతిక సహకారపు ఫలితాలు బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణంలో బాగా కనిపిస్తాయి [illegible] శ్రీ జార్జి.

బొకారో స్టీల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు ఇంకా ఇలాఅన్నారు: "సాలుకి పది లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తిచేసేటందుకు భిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని నిర్మించు తున్నప్పుడు దానికి కావలసిన పరికరాలలో 80 శాతం సోవియట్ యూనియన్ నుంచి దిగుమతి చేసుకున్నాం. 20 శాతం పరికరాలు మాత్రమే మనదేశంలో తయారయాయి. దాన్ని విస్తృత మొనర్చినప్పుడు సోవియట్ యూనియన్ నుంచి దిగుమతి చేసుకునే పరికరాల శాతం 70కి తగ్గింది. ఇప్పుడు బొకారో కర్మాగార నిర్మాణంలో ఈ నిష్పత్తి తారుమారు అయింది. దాని నిర్మాణానికి ఉపయోగించే పరికరాలలో 60 శాతం మనదేశంలోనే తయారవుతున్నాయి. సాలుకి 17 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే దశకు ఎంత ఖర్చు అవుతుందని అడిగగా, 670 కోట్ల రూపాయలవుతుందని ఆయన చెప్పారు.

ఖర్చుపట్టి మేటుగ పెరగడానికికారణం ఏమిటన్న ప్రశ్నకు సమాధానంచెబుతూ ఉక్కు ధరలు పెరగడం, కస్టమ్స్ సుంకాలు అధికం కావడం, రూపాయి మారకం విలువ తగ్గించబడటం అనేవి మూడు అందుకు కారణాలని శ్రీ జార్జి అన్నారు.

అత్యంత అభివృద్ధిచెందిన సాంకేతిక విషయాల నుపయోగించి ఈ కర్మాగారక డిజైను చేయబడిందని, అందు మూలంగా దాని నిర్మాణానికి తక్కువ పరికరాలు, తక్కువ పెట్టుబడి అవసరమవుతాయని ఆయన అభిప్రాయం.

మార్కెట్ లో ఇంతవరకు తక్కువ సప్లయి అవుతూన్న ఉక్కు లేకుండా బొకారో కర్మాగారం తయారుచేస్తుంది శ్రీ జార్జి అభిప్రాయం ప్రకారం దేశంలో ఈ పరికరాలకు గిరాకీ పెరుగుతుంది. 1971లో బొకారోకర్మాగారం మొదటి దశను అందుకునేటప్పటికి దేశానికి ఆ పరికరాలు సప్లయి కావడం మొదలవుతుంది. రెండోదశ పూర్తి అయిన తరువాత వీటి సప్లయిలు రెండింతలు అవుతాయి. ఆ విధంగా బొకారో ఉక్కు కర్మాగారం భారతదేశపు పురోగమనానికి ముఖ్యమైన సహాయం చేస్తుంది.

త్వరలో నిజలింగప్ప ముఖ్యమంత్రి పదవి విరమించే సూచన

బెంగుళూరు, ఏప్రిల్ 14 (యు. ఎన్. ఐ)

"నెల రెండునెలలతర్వాత నిజలింగప్ప ముఖ్యమంత్రిగా ఉండకపోవచ్చు. ఉన్నాళ్ళు బాగానేరేశానని అనుకుంటున్నాను. అని మైసూర్ ముఖ్యమంత్రి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ సెంట్రల్ కాలేజీ పూర్వవిద్యార్థులసమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

కాలేజీ భవననిర్మాణానికి గ్రాంటు కోసం నేనిన విజ్ఞప్తికి సమాధానమిస్తూ ముఖ్య

గాంధీజీ శతజయంతిలోగా దేశమంతటా మద్యనిషేధం

కార్యకర్తలు ప్రతిన బూనాలని శ్రీమతి యశోధర దాసప్ప ఉద్బోధ

హుజూరాబాద్, ఏప్రిల్ 14 (యు. ఎస్. ఐ) 1969 అక్టోబర్ 2వ తేదీ నాటికి దేశమంతటా మద్యనిషేధం అమలులోకి వచ్చేటట్టు చేయడానికి ప్రతిన బూనాలని మైసూరు మాజీమంత్రి శ్రీమతి యశోధర దాసప్ప మద్యనిషేధ ప్రచార కార్యకర్తలను నేడు ఉద్బోధించారు.

జాలుగవ అఖిలభారత మద్యనిషేధ సదస్సు చివరిరోజు సమావేశంలో ప్రసంగిస్తూ, శ్రీమతి యశోధర దాసప్ప, ప్రసంగాలవల్ల, తీర్మానాలవల్ల ప్రస్తుతపు పాలకుల మనస్సు మారేఅవకాశం లేదని చెప్పారు. శ్రీమతి యశోధర దాసప్ప మద్యనిషేధం సమస్యపై లోగడ మంత్రివర్గం నుండి రాజీనామా చేసారు.

మద్యనిషేధ ప్రచార కార్యకర్తలలో స్థైర్యం, కష్టపడి పనిచేసే స్వభావం, త్యాగనిరతి ముఖ్యమైనవనీ అవి చెప్పారు.

ఉద్యమ పారధ్యం స్వీకరించడానికి తాము సంసిద్ధమని శ్రీమతి యశోధర దాసప్ప చెప్పారు.

మద్యనిషేధ చట్టాన్ని సడలించడం వాంఛనీయం కాదని మంత్రివర్గంలో తన సహచరులకు నచ్చచెప్పడానికి ఆరు నెలలు ప్రయత్నించి సాధ్యపడకపోయినదనీ, కొందరు మంత్రులు తమను "దాదస్తులు" అని కూడా అన్నారని ఆమె పేర్కొన్నారు. తాను మంత్రి పదవినుండి వైదొలగిన తర్వాత మద్యనిషేధ చట్టాన్ని సడలించడం జరిగినదని చెప్పారు.

పూర్వం మద్యపానానికి అలవాటు పడినవారు ఏదో సాయంత్రం వేళలో సేవించడం అనవాయితీగా ఉండేదని, కాని ఈ రోజులలో పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఎప్పుడంటే అప్పుడు త్రాగుతున్నారని శ్రీమతి యశోధర దాసప్ప విచారం వ్యక్తపరిచారు.

డాక్టర్ సుశీలానయ్యర్, డాక్టర్ జీవరాజ్ మెహతా, ఆచార్య కృపలానీ, శ్రీమతి సుచేతా కృపలానీ ఈ నలుగురితో కూడిన ప్రతినిధివర్గం పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్. ఎల్. కపూర్‌ను రేపు కలుసుకొని, పుదుచ్చేరిలో మద్యనిషేధం అమలు పరచాలని విజ్ఞప్తి చేస్తారు.

మహాసభ తీర్మానాలు

ఆచార్య కృపలానీ ఈ మహాసభలో ప్రసంగిస్తూ మద్యనిషేధోద్యమ కార్యకర్తలు ఒక్కొక్క క్లబ్బుకు వెళ్ళి మద్యపానంవల్ల హానినిగురించి జాగ్రుతపోటులకు వివరించి వారిఅలవాట్లను మార్చాలని సూచించారు.

ఆదాయం అర్జనకోసం మద్యం విక్రయాన్ని ప్రభుత్వం ప్రోత్సహించడం అత్యంత కిరాతకమైన కృత్యమనీ, పేద ప్రజలను వంచించి దోచుకొని సేకరించే ఈ ధనంతో ప్రభుత్వ ఖజానాలను నింపుకొనడం దోపిడీకంటె ఘోరమైన చర్యలని శ్రీ రాజగోపాలాచారి విమర్శించారు.

ప్రజలను త్రాగుడుకు ప్రోత్సహించి తద్వారా ఆర్జించే ధనం వెనువెంటనే ప్రభుత్వం పాపాన్నికూడా ఒడిన కట్టుకుంటున్నది.

కుటుంబంలో ఆర్జనపరుడు ఆదాయాన్ని అవ్యక్తి ఆర్జనపై ఆధారపడే భార్యా పిల్లలకు చెందకుండా ప్రభుత్వం కొల్లగొడుతున్నది. ఈ ధనాన్ని అట్టిపెట్టుకోవడంకూడా మహాపాపమే. మద్యపానం కొనసాగుతున్నంత కాలం పేదప్రజల అభ్యున్నతికై ప్రభుత్వంగైకొనే ఏచర్యవల్ల ఫలితం ఉండదు.

మైసూరులో మద్యనిషేధం రద్దు ద్వారా 11 కోట్ల రూపాయల మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందన్న వార్తపై వ్యాఖ్యానిస్తూ, "మద్యానులో మద్యనిషేధం రద్దుచేస్తే యాభై కోట్లమేరకు ప్రభుత్వానికి ఆదాయం పెరుతుంది, కాని ఈయాభై కోట్ల వెంటవచ్చిన పాపాలభారాన్ని మోస్తూ ప్రభుత్వం ఏదైనా మంచిని చేయగల్గుతుందా? ఇలా మాట్లాడడం మహాపాపాన్ని మాత్రమే సూచిస్తుంది" అని రాజాజీ అన్నారు.

దేశంలో మద్యనిషేధాన్ని పూర్తిగా అమలు పరచాలన్న ప్రతిపాదనను నిర్లక్ష్యం చేస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అఖిలభారత మద్యనిషేధ మహాసభ ఆమోదించిన తీర్మానంలో నిశితంగా విమర్శించారు.

రాజ్యాంగం ఆదేశిక సూత్రాన్ని జాతి సిత మహాత్మాగాంధీ బోధలను దీనజనావళి ఆక్రందనను గడ్డిపోచ సమానంగా భావించి త్రోసిపుచ్చుతున్నందుకు ప్రభుత్వాన్ని ఈమహాసభ విమర్శించింది.

ఒకవైపు గాంధీ శతజయంతి జరుపబోతున్న తరుణంలో మరొకవైపు మద్యనిషేధాన్ని క్రమంగా రద్దుచేసి ప్రభుత్వం కల్లు సారాయిలను ప్రవహింపచేయడానికి పూనుకొనడం శోచనీయమని ఈ తీర్మానంలో అన్నారు.

గాంధీ శతజయంతి నాటికి దేశంలో సంపూర్ణంగా మద్యనిషేధం ప్రవేశపెట్టాలనీ, మద్యనిషేధ చట్టాన్ని ఉల్లంఘించిన నేరస్తులకు కఠినశిక్ష విధించాలనీ, అరిష్టులు, ఆసవాల ఉత్పత్తి, పంపిణీలపై కట్టుదిట్టాలను కఠినంగా అమలు పరచాలనీ, ఫ్యాక్టరీచుట్టూ రెండుమైళ్ల మేర ప్రాంతంలో ఎక్కడా కల్లు సారాయి దుకాణాలు ప్రారంభించడానికి అనుమతించరాదనీ, వేతనాలు పెంచి పోషకాహార ఈ దుకాణాలను మూసివేయాలనీ ప్రభుత్వోద్యోగులు, అధికారులు విందులలో మద్యం సేవించడాన్ని నిషేధించాలనీ ఈ మహాసభ కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

అఖిల భారత మరాఠీ సాహిత్య మహాసభ సందర్భంలో సేకరించిన నిధి మండి 5 వేల రూపాయలకు చెక్కును జాతీయ రక్షణ నిధి నిమిత్తం విశాఖంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ నెల 11వ తేదీన సమర్పించినప్పటి దృశ్యం

1973-74 నాటికి విదేశీ సహాయంసగానికితగ్గింపు

స్వశక్తిపై ఆధారపడగల స్థితి సాధనకు ప్లానింగ్ కమిషన్ సూచనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (యు యన్ ఐ) నాలుగవ ప్రణాళికపై ప్లానింగ్ కమిషన్ సిద్ధంచేసిన ప్రాథమిక నివేదికను కేంద్ర మంత్రివర్గం త్వరలో చర్చిస్తుంది.

దేశం అన్నిరంగాలలో స్వశక్తిపై ఆధారపడగల స్థితిని సాధించడానికి జరుగుతున్న కృషి, వేగాన్ని శీఘ్రతరం చేయడం లక్ష్యంగా ప్లానింగ్ కమిషన్ ఈ నివేదికను సిద్ధంచేసినది.

మంత్రివర్గం సూచించే మార్పులు చేర్పులతోసహా ఈ నివేదికను వచ్చే నెల 17, 18 తేదీలలో జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో చర్చిస్తారు.

ప్రస్తుతం స్వీకరిస్తున్న విదేశీసహాయం పరిమాణాన్ని 1973-74 సంవత్సరం నాటికి సగానికి తగ్గించడానికి చర్యలను ఈ నివేదికలో సూచించారు.

సువ్యవస్థితమైన పరిశ్రమలలోసాధ్యమైన మేరకు అధిక సంఖ్యలో ఉత్పత్తి విభాగాలను నెలకొల్పడానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం ప్లానింగ్ కమిషన్ లక్ష్యం మూడవ ప్రణాళికలో కూడా ఇదే సూత్రాన్ని నిర్దేశించినప్పటికీ రాష్ట్రాలు చేసిన రాజకీయ ఒత్తిడికి కేంద్రం లొంగిపోవడంవల్ల ఈసూత్రాన్ని అమలుచేయడేక పోయారు.

విదేశాలనుండి దిగుమతి చేసుకున్న యంత్ర పరికరాలు లేకుండా విదేశీయులసాంకేతిక పరిజ్ఞానంసలహాలేకుండా నిర్వహించే ఉత్పత్తి విభాగాలకు లైసెన్సింగ్ నిబంధనలు వర్తింపజేయరాదనీ, ఏవో కొద్దిపాటి యంత్రాలను మాత్రమే విదేశాలనుండి దిగుమతిచేసుకునే విభాగాలకు ఈ నిబంధనలలో దిగుమతి కంట్రోళ్ళు మాత్రమే వర్తింపజేయాలనీ, మిగతా నిబంధనల విషయంలో మినహాయింపు ఇవ్వాలనీ, ఈ నివేదికలో సూచించారు.

పెట్టుబడిపెట్టి పరిశ్రమలు నెలకొల్పదలచిన వారికి ఈ చర్యలు ప్రోత్సాహం ఆకర్షణ కల్పించడమేగాక, విదేశీసహాయం అవసరాన్ని చాలావరకు తగ్గిస్తుంది. ఈ విధంగా ఆదా అయిన విదేశీమారకాన్ని ముఖ్యమైన మిగతా రంగాలలో వినియోగించుకోవచ్చు.

మూడేళ్ళలో ఆహార దిగుమతుల నిలుపుదల

పి. యల్ 480 ఒప్పందంక్రింద అమెరికానుండి ఆహారధాన్యాల దిగుమతిని, నాలుగవ ప్రణాళిక అమలు ప్రారంభమైన తరువాత మూడేళ్ళలోగా అనగా 1971-72 సంవత్సరం నాటికి నిలిపివేయవచ్చునని ప్లానింగ్ కమిషన్ ఆశిస్తున్నది.

అవసరమైన సమయంలో విదేశీయోగించుకొనడానికై ప్రస్తుతం జరగనై అయిదు ముఖ్య లక్షల టన్నుల ఆహారధాన్యాలు నిల్వచేసుకొనగల్గుతున్నాము. వర్షపు సంవత్సరం కూడా మంచి పంట వస్తుందనే ఆశతో ప్లానింగ్ కమిషన్ ఈ నిల్వలను యాభై లక్షల టన్నుల వరకు పెంచుకొనవలెనని సూచించగా ఈ మాత్రం నిల్వలు సమకూరు, కొనగల్గితే ధరల హెచ్చుతగ్గుల తాకిడిని సులభంగా తట్టుకొనవచ్చు

ప్రణాళిక పెట్టుబడి

ప్రణాళిక పెద్దదా? చిన్నదా? అనే విషయం ముఖ్య కాదనీ, స్వయంశక్తిపై ఆధారపడగల్గితి సాధించడానికి ఉద్దేశించిన చర్యలను ఎంతవరకు అమలు జరుపగలమనే విషయం ముఖ్యమనీ ప్లానింగ్ కమిషన్ భావిస్తున్నది.

అధిక పెట్టుబడి అవసరమైన పెద్ద ప్రణాళిక రూపొందిస్తే విదేశీసహాయం కూడా అంతే అధిక మొత్తం అవసరమౌతుంది. దేశంలో పన్నులుకూడా అంత అధిక మొత్తంలో వసూలుచేయవలసివస్తుంది కాబట్టి పెద్ద ప్రణాళిక విషయంలో ప్లానింగ్ కమిషన్ సుముఖంగా లేదు.

వ్యవసాయ రంగంలో ఉత్పత్తిపెరుగుదల రేటు ఏటా నాలుగునుండి ఐదు శాతం ఉండాలనీ పారిశ్రామికరంగంలో ఏడునుండి ఎనిమిదిశాతం మేరకు ఉండాలనీ ఈ విధంగా ఈ రెండింటికీ కలిపి పెరుగుదలరేటు మొత్తం మీద ఐదు ఆరు శాతం మధ్య ఉండాలనీ ప్లానింగ్ కమిషన్ సూచించింది

ఉత్పత్తిలో ఈ రేటుల పెరుగుదల సాధించడానికై 23750 కోట్ల పెట్టుబడితో ప్రణాళిక ముసాయిదాను, ప్లానింగ్ కమిషన్ లోగడ నిర్ణంచేసింది. అయితే ఇప్పుడు సమర్పించిన ప్రాథమిక నివేదికలో ఈ విషయం ఏదీ ఇదమిద్దమని చెప్పలేదు, లోగడ ముసాయిదాలో సూచించిన 23750 కోట్లకు మించకుండా 20 వేల కోట్లకు తగ్గకుండా ఈ రెండింటి మధ్య ఏదోఒక మొత్తాన్ని నిర్ణయిస్తారని భావిస్తున్నారు.

సాధించదలచుకున్న అభివృద్ధి రేటు ఉజ్జాయింపుగా నిర్ణయించారు. ఈ రేటుమన అభివృద్ధి సాధించదలచుకుంటే వివరంగాలలో అదనంగా ఎంత పెట్టుబడి అవసరం అనే విషయం ఇంకా పూర్తిగా పరిశీలించలేదు.

ఉదాహరణకు, సువ్యస్థిత పరిశ్రమలలో ఏటా ఏడునుండి ఎనిమిదిశాతం మేరకు చొప్పున ఉత్పత్తిలో అభివృద్ధి సాధించదలచుకున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న వనరులనేపూర్తిగా వినియోగించుకొని ఈ రేటును అభివృద్ధి సాగించగలిగితే అదనంగా పెద్దగా పెట్టుబడి పెట్టవలసిన అవసరం ఉండదు

రాష్ట్రాలు కేంద్రమూలధనం ఏటా 260 కోట్లమేరకు అదనంగా వనరులు సమకూర్చాలన్న లక్ష్యంకూడా సులభంగానే సాధించవచ్చు.

పన్నులు ఇంకా పెంచి వనరులను సమీకరించుకొనడం ద్వారా పెట్టుబడి పెంచుకొనగలమనే అంచనా కాకుండా పరిణామాలను రచించవద్దనీ, మన ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఒక కొత్త కాలంపాటు పన్నుల హెచ్చింపును తట్టుకొనజాలదని ఉపప్రధాని మొరార్జీదేశాయి ఇటీవల ప్లానింగ్ కమిషన్‌ను హెచ్చరించినట్టు తెలుస్తున్నది.

"కచ్ సమస్యపై ప్రధాని ఎన్నికకు నిలువాలి:" వాజపేయి సవాల్

రాజ్‌కోట్, ఏప్రిల్ 14 (పి.టి.ఐ) కచ్ సమస్యపై ఉపఎన్నికకు పోటీ చేయవలసిందిగా ప్రధానిని జనసంఘ అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారీవాజపేయీ నేడిక్కడ సవాల్ చేశారు.

"ప్రధానీ, నేనూ ఉభయులం ఉత్తర ప్రదేశ్‌నుండే ఎన్నికై వస్తాము ఈ సమస్యపైన ప్రధాని స్వంతనియోజకవర్గమైన రాయ్‌బరేలీ నుండి ప్రధానితో పోటీకి నిలబడడానికి సిద్ధంగా ఉన్నాను" అని శ్రీ వాజపేయి అన్నారు

వారణాసిలో పిస్తోళ్ళను తయారుచేసే రహస్య కర్మాగారం

వారణాసి, ఏప్రిల్ 14 (పి.టి.ఐ) మొహల్లా జగన్‌గంజ్ అనే చోట రహస్యంగా పిస్తోళ్ళనుతయారు చేస్తున్న ఒక ఫ్యాక్టరీపై నిన్న పోలీసులు దాడి చేసారు

రహస్యంగా నడుస్తున్న ఈ చిన్న పైకర్మాగారంలో సకల పరికరసాధనాలు ఉన్నాయి

నాలుగు రివాల్వర్లను, తూటాలను పూర్తిగా తయారుగాని కొన్ని తూటాలను, విదేశీగుర్తులు ఉన్నకొన్ని యంత్ర పరికరాలను పోలీసులు స్వాధీన పరచుకొన్నారు.

ఐదుగురు వ్యక్తులను పోలీసులు నిర్బంధించారు.

ఉత్తమ ఫలితాలకై ఇంజనీర్ల కృషి

మంత్రి సలీమ్ సలహా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14

ఇంజనీరింగ్ విద్యార్థులు కాలేజీలలో విద్యార్థులు నిస్వార్థసేవకు "సాంకేతిక రంగంలో స్వాతంత్ర్య" సాధించాలని న్యాయశాఖ ఉపమంత్రి మహమ్మద్ యూనస్ సలీమ్ అన్నారు.

జనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్రప్రదేశ్ శాఖ విద్యార్థుల వార్షిక సభలకు ప్రారంభోత్సవంలో దేశంలో ఇంజనీర్లు ఉత్తమ ఫలితాలనే సాధిస్తున్నారని అయితే ఇంకా పురోభివృద్ధి సాధించాల్సి ఉన్నదని ఆయన అన్నారు

దేశంలో సుస్థిర ప్రజాస్వామ్య పునాదులను కలిగించి వేయడంలో విద్యార్థులను ఉపయోగించుకోవాలని యత్నించే స్వార్థపరులైన నాయకుల విషయంలో విద్యార్థులు జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు.

విద్యార్థిమండలి అధ్యక్షులు శ్రీ పి.జి.కె మూర్తి అతిథులకు స్వాగతం పలుకుతూ రైల్వేల విద్యుదీకరణ, డీజిల్ ఇంజన్లను ప్రవేశపెట్టడం గూర్చి ప్రస్తావించారు.

శ్రీ సలీమ్‌ను శ్రీ దిల్లార్ హుస్సేన్ సభికులకు పరిచయం చేసారు. శ్రీ మెయినుల్ హసన్ నివేదికసమర్పించారు

సదరోయ ప్రాజెక్టులపై జరిగిన చర్చాగోష్ఠిలో బహుమతులు లభించిన వారికి శ్రీ సలీమ్‌పతకాలుపంచిపెట్టారు శ్రీ వి. శ్రీనివాసరావు వందన సమర్పణ చేసారు.

వియత్నామ్ శాంతి వాదుల విచారణపట్ల నిరసన ప్రకటన

న్యూయార్క్, ఏప్రిల్ 14 (ఎ.ఎఫ్.పి) వియత్నామ్ యుద్ధవ్యతిరేక ప్రదర్శనలలో పాల్గొన్న బెంజమిన్‌స్పాక్ మరో నలుగురు శాంతివాదులపై బోస్టన్‌లో విచారణ జరగనుండటంపట్ల ఆక్షేపణను వ్యక్తపరుస్తూ 9,300 మంది యూనివర్సిటీ అధ్యాపకులు, స్కూలు టీచర్లు "న్యూయార్క్ టైమ్స్" పత్రికలో మూడుపేజీలఅడ్వర్‌టైజ్‌మెంట్ ప్రచురించారు.

విచారణ బుధవారంనాడు ప్రారంభమవుతుంది. ఐదుగురు శాంతివాదులపై అభియోగాలను ఉపసంహరించవలసిందిగా కోరుతూ ప్రెసిడెంట్ జాన్సన్‌కు టెలిగ్రాములు పంపవలసిందిగా అధ్యాపకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

"విచారణ జరుగుతున్నది శాంతివాదులపై అభియోగాలను గురించికాదు. నిజానికి ఆనాడు విచారణకు వస్తున్నది "వియత్నామ్ విధానం" అని ప్రకటనలో పేర్కొన్నారు.

రాజ్యాంగ సవరణలు సూచించడానికి నిపుణుల సంఘం

జనసంఘనాయకుని సూచన

అహమదాబాద్, ఏప్రిల్ 14 (పి.టి.ఐ)

గతపదినిమిషాలు జరగనున్న భారత రాజ్యాంగంలో అవసరమైన సవరణలు చేయడానికి పార్లమెంటుకు సూచించేందుకు న్యాయశాస్త్రవేత్తలు, శాసన వ్యవహారాల నిపుణులు, ప్రముఖ పార్లమెంటు సభ్యులతో ఒక కమిటీని నియమించాలని భారతీయ జనసంఘ అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయీ నేడిక్కడ సూచించారు.

అనేక అంశాలపైన మన రాజ్యాంగం అస్పష్టంగా ఉందని వివరణలు అవసరమని శ్రీ వాజపేయీ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

గవర్నర్లు, స్పీకర్ల అధికారాలను స్పష్టంగా నిర్వచించాలని ఆయన అన్నారు.

నాగావిద్రోహుల పాలక వ్యవస్థకు "రాజ్యాంగ" రచనా సంఘం

కోహిమా, ఏప్రిల్ 14 (పి.టి.ఐ) నాగాలాండ్‌లో ప్రస్తుత రాజకీయ పరిస్థితి దృష్ట్యా అక్కడ మరో ఆరు నెలలు "అధ్యక్ష పాలన" అంటే తన స్వంత పరిపాలన జరిగినప్పట్టు నాగా విద్రోహుల పాలకవ్యవస్థ "అధ్యక్షుడు" మహాయోచనలు చేస్తున్నాడు.

అజ్ఞాత పాలకవ్యవస్థకు ఒక "రాజ్యాంగాన్ని" రూపొందించడానికి ఒక కమిటీని నియమిస్తున్నట్టు ఈ "అధ్యక్ష" పాత్రధారి ప్రకటించాడు

నాగాలాండ్‌లో కాల్పుల విరమణను సక్రమంగా పాటిచేసేట్టు చూసే విషయమై గవర్నర్‌తో చర్చల నిమిత్తం నాగా విద్రోహులు ఈ నెల 20వ తేదీన దిమాపూర్ వెడుతున్నారు.

మరోసారి అధ్యక్షుడు కావాలనేకోర్కె లేదు: సుకర్నో స్పష్టీకరణ

జకార్తా, ఏప్రిల్ 14 (పి.టి.ఐ) మరోసారి అధ్యక్షుడు కావాలనే కోరిక తనకు లేదని మాజీ అధ్యక్షుడు సుకర్నో ప్రెసిడెంట్ సుహార్తోకు వ్రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు.

డాక్టర్ సుహార్తోకు అధ్యక్ష పదవికి ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని సుకర్నో అభినందనలు తెలిపారు.

పరీక్షలకు హాజరు కావాలని విద్యార్థి నాయకుని విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 14

విద్యార్థులంతా పరీక్షలకు హాజరై యూనివర్సిటీ ప్రశాంత వైజ్ఞానిక వాతావరణాన్ని పరిరక్షించాలని ఉస్మానియా విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ హరినాథరావు నిన్న ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఇటీవల కొన్ని అవాంఛనీయ సంఘటనల అనంతరం యూనివర్సిటీలో ప్రశాంతత నెలకొన్నదనీ, అందుదోహదం చేయుచున్న విద్యార్థులు అభినందనీయులని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు

సర్వే అధికారులసంఘం

హైదరాబాద్, ఏప్రిల్ 14

సర్వే ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలుహర్షోత్సాహాలు సందర్భంగా జరిగాయి

నూతన అధ్యక్షులుగా శ్రీ పి. కస్తూరిరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ డి. వెంకటరావు,

కార్యదర్శిగా శ్రీ ఎస్. రామలింగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా శ్రీ ఎస్. సుబ్బన్న ఎన్నికైనారు.

వార్షికోత్సవాలకు ముఖ్య అతిథిగా రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు హాజరైనారు.

సర్వే-సెటిల్మెంట్స్ డైరెక్టర్ శ్రీ గురుదాస్ ఐ. ఎ. ఎస్. అధ్యక్షత వహించారు.

వివాహాలు — పండుగలకు
కొత్తగా వచ్చాయి
బనారస్, కంచి, ధర్మవరం, బెంగుళూరు
సిల్కు చీరలు
వెంకటరమణ బనారస్ సిల్క్‌హౌస్
గద్వాల్ షాపు
3-2-100, జనరల్ బజార్, సికింద్రాబాద్
ఫోన్: 76548

మీ యొక్క ఆభరణములకు శ్రేష్ఠమైనవి
ఒరిజినల్ పనామా వజ్రములు
బ్రిల్యాంట్ క్వాలిటీ
స్పెషల్ క్వాలిటీ
ఇవి అన్ని ఊర్లయందు దొరుకును
తయారు చేయువారు.
ఎ. సుబ్బరాయులు శెట్టిగారు
తిరుచ్చిరాపల్లి-8

వివాహములకై ప్రత్యేకమైన సరుకు
బనారస్, కంచి, బెంగుళూరు
మదురై, వెంకటగిరి, గద్వాల
బోరెలు
ఆర్.ఆర్.గోపాల్
బట్టల వ్యాపారస్తులు
పత్తర్‌గట్టి, హైదరాబాద్. (ఎ.పి)
ESTD 1914
Phone 91854

అందమైన బొక్కెనలు డబ్బుతో కొనదగిన
వాటిలో మేటి
సారథి
బొక్కెనలు
ఎన్నటికీ కారవు-
మొత్తబొక్కెనంతా
మిషన్‌తో తయారు
కావడమే దీనికి కారణం.
Sarathi
తయారుదారులు:
శ్రీ కృష్ణ ప్రైవేట్ లిమిటెడ్
నం. 6 సిటీ కలకత్తా-1 (ఇండియా)

ఎక్కువ
ఆహారమును
పండించండి!
ఎక్కువ ఆహారమును పండించే అవసరము మనకు పూర్వము ఎప్పటికంటే నేడు ఎంతో హెచ్చుగా ఉంది. సమృద్ధమైన, సామర్థ్యమైన కిర్లోస్కర్ ఎస్. డబ్ల్యు పంపులు మరియు కిర్లోస్కర్ ఎమ్. వి. పి. మోనోబ్లాక్ పంపుల సహాయముతో మీ పొలములకు నీటి పారుదల సౌలభ్యమును కలిగించుకోండి
కిర్లోస్కర్ పంపుల సహాయముతో
తయారుచేయువారు
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, దేవాస్ (ఎమ్.పి)
రిజిస్టర్డ్ & హెడ్ ఆఫీస్ కిర్లోస్కర్ వాడి, జిల్లా సాంగ్లి, మహారాష్ట్ర.
ఆంధ్రప్రదేశ్ - ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ వరంగల్, హైదరాబాద్, మహబూబ్‌నగర్ నల్గొండ, ఖమ్మం జిల్లాలకు డిపో అండ్ బ్రాంచి ఆఫీసు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్ 888/బి అండ్ 8, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ (ఆ. ప్ర)

పురుషులకు ప్రత్యేకమైన షాపు
సూటింగు * షర్టింగులకు * టెరిన్ * ఫ్లెక్సీ
కాటన్‌లలో కొత్త స్టాకు వచ్చింది
ఎచ్. ఎమ్. హుసేన్
క్వాలిటీ డ్రాపర్స్
ఫోన్: 72881 మహాత్మాగాంధీ రోడ్ సికింద్రాబాద్
(Khan & Sons)

వివాహములకు, శుభకార్యములకు
మరియు
నిత్యవాడుకలకు
చేనేత చీరలు
గొప్ప స్టాకు
రు. 1 నుండి రు. 1000 వరకు
నేడే కొనండి
ఆంధ్రా హ్యాండ్‌లూమ్ సెంటర్
నాంపల్లి, హైదరాబాద్, ఫోన్: 64180
(Jamsheed)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డ్
వేలం ప్రకటన
ఆఫీసు వేస్టు కాగితం 25-4-68న మధ్యాహ్నం 4గంటలకు బహిరంగ వేలంలో "విద్యుత్ సౌధ", ఖైరతాబాద్ హైదరాబాద్-4లో అమ్మబడును. ఇష్టమున్నవారు మరుసటి నిబంధనలను దగుపు సంతకంచేసినవారిమంచి పొందవచ్చును
సి. ఎస్. రెడ్డి
విద్యుత్ సౌధ చీఫ్ ఇంజనీర్ ఎలక్ట్రిసిటి
హైదరాబాద్-4 ప్రొక్యూర్మెంట్

మీరు బలహీనత కలిగి ఉన్నారా!

బలము, ఉత్సాహము, యౌవనము పొందుటకు గాని, స్త్రీ పురుష సంబంధరహస్యసుఖ సంకట వ్యాధుల నివారణ కొరకు నివారణ కొరకు గాని మీరు స్వయంగా వెంటనే డాక్టర్ పుల్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) గారిని ఉదయం 8 మొ. 1 గంట వరకు సా. 5 మొ. 9 గంటలవరకు సంప్రదించండి
మేనేజర్ షాహి దవాఖానా
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఎదుట, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్ (ఆం.ప్ర.)
ఫోన్: నెం. 87513.

మూడేళ్ళలో ఆహార దిగుమతుల నిలుపుదల

ప్రణాళిక పెట్టుబడి

వారణాసిలో పిస్తోళ్ళను తయారుచేసే రహస్య కర్మాగారం

రాజ్యాంగ సవరణలు సూచించడానికి నిపుణుల సంఘం

అంజలి

రోజు ఉ. 10-30కు ప్రత్యేక ఆట

ప్రచండభైరవి

శాంతారావు, రాజసులోచన

రేట్లు: రు. 0-50, 1-00, 1-40, 1-80

నేడే చూడండి

విజయ సురేష్ కంబైన్స్ వారి

పాపకోసం

విజయలక్ష్మి టాకీస్

ఆమీర్‌పేట

సెలెక్టు-బోలారం

3 ఆటలు: 3-00, 6-15, 9-30

విజయరిలీజ్

10వ సంయుక్త వారం!

పి. ఎస్. వి. ప్రతిమ్ము వారి

ఆధ్రి

(తస్లీమున్ కలర్)

దిలీప్‌కుమార్, సహీదా రెహమాన్, మనోజ్‌కుమార్, నిమి, మోహన్ చోటి, ఉల్లాసి, ఆగా, ప్రాణ్

దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్ సంగీతం: నౌషాద్

ప్యాలెస్ ప్యారడైజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు సమయాలు: 3-00, 6-15, 9-30

అపూర్వ తీరందాజ్ భారత కారంగాజారీ గుర్జార్ కాంచేడీ

— విజయ రిలీజ్

RAHAT MAHAL

ఫోన్ 28647

నేడే చూడండి

మహిళా ప్రపంచాన్ని విజ్ఞానంగా చిత్రీకరించిన మహా తరం సాహసోపేత కృత్యాలుగల చిత్రం



మిచెల్ కొనర్స్, డర్క్ బోగార్డ్, రఫ్ వల్లోన్-మార్గరిట్ లీ.

ఆటలు: 3-30, 6-30, 9-30.

చెకోస్లావేకియా చలన చిత్రోత్సవం

1968 ఏప్రిల్ 12 నుండి 18 తేదీ వరకు

చిత్రాణి టాకీస్

రాణిగంజ్, సికింద్రాబాద్.

14-4-1968 నాటి ప్రదర్శనలు

కథాచిత్రం: "ఎస్సాసినేషన్" 1968 మాస్కో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో స్వర్ణపతకం పొందినది

డాక్యుమెంటరీ చిత్రం: "పైడుయుస్కైల్ మోవాలిసా"

ప్రదర్శన సమయాలు: సాయంత్రం 3-30, 6-30 రాత్రి 9-30

అడ్మిషన్ రేట్లు:

రు. 2-90; రు 2-00; రు 1-40; రు 0-80.

జనసంబంధ శాఖ,

హైదరాబాద్ — ఎ.పి

నేడే చూడండి! నేడే చూడండి!!

అన్నపూర్ణావారి

ఇద్దరు మిత్రులు

నిర్మాత: డి. మధుసూదనరావు దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

నాగేశ్వరరావు, గుమ్మడి, రాజసులోచన, జి. వి. రోజా వగైరా

అలంకార్-సికింద్రాబాద్ అప్సర-లాల్ దర్వాజ

రోజూ ఆటలు: 2-30, 6-00, 9-30 నవయుగ

రహత్-(ముషీరాబాద్)

ఏప్రిల్ 15,16 17,18 తారీఖులు

ఉదయం 11-00 గం.

స్వప్నసుందరి

(తెలుగు)

దా:- ఎ. నాగేశ్వరరావు, అంజలీదేవి, శివరావు వగైరా

రేట్లు: రూ. 0-50, 0-80, 1-10, 1-50

నేడే చూడండి

ఎ.వి.ఎమ్. వారి

అవేకళ్లు

(తస్లీమ్ కలర్)

కృష్ణ, కాంచన, పద్మనాభం

శుభాష్-ముషీరాబాద్

రోజు: 2-45, 6-00, 9-30 ఆట

రాజేశ్వర్-(సికింద్రాబాద్)

(ఏప్రిల్ 15,16,17,18 తారీఖులు)

ఉదయం-11-00 గం.

శాంత (తెలుగు)

దా:- యస్.టి. రామారావు, గుమ్మడి, రేలంగి, కృష్ణకుమారి, అంజలీదేవి, గిరిజ వగైరా

విజయవంతమైన 6వ సంయుక్త వారం

అశోక్ అంజలి

హైద్రాబాద్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

గమనిక: కాంప్లిమెంటరీలు చెల్లవు

టి. వి. లో

నేడే చూడండి!

Warner Bros. unlocks all the doors of the sensation-filled best seller.

HOTEL

Directed by Written for the Screen and RICHARD QUINE • Produced by WENDELL MAYES

TECHNICOLOR® FROM WARNER BROS.

ప్రముఖ తారాగణం

నేడు మా 3 30లకు మ్యాట్నీ

బస్సు రేట్లు తగ్గింపుకోసం ప్రతిపక్షాల ఆందోళన

పి. లక్ష్మీదాస్ ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 14 ఎ.ఎన్.ఎస్. ఆర్.టి.సి. బస్సుచార్జీల రేట్లను పెంచుతూ రాష్ట్రప్రభుత్వము రాష్ట్ర రోడ్ రవాణా కార్పొరేషన్ అధికారులు గైకొన్న చర్యను విమర్శిస్తూ హైదరాబాదు సిటీ కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టులు) ఆర్గనైజర్ శ్రీ పి. లక్ష్మీదాస్ ఒక ప్రకటన చేశారు. ఆర్.టి.సి. బస్సుచార్జీల రేట్లను 50శాతము మేరకు పెంచినట్టు ఆయన పేర్కొన్నారు. అంతవరకు నాగార్జున సాగర్-హైదరాబాదు రూట్‌లో కిలోకు బస్సు చార్జీ రేటు నాలుగు రూపాయల 60 పైసలు ఉండేదనీ బస్సుచార్జీల రేట్లు హెచ్చింపు ఫలితంగా ఇప్పుడు ఏడు రూపాయల 20 పైసలకు పెరిగిందనీ ఆయన అన్నారు. ఆర్.టి.సి. బస్సు చార్జీలు లాభార్జనకు పరిమితమై ఉండరాదనీ, ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు కౌశరేట్లకు అందుబాటులో ఉండేటట్టు చూడటమే సంక్షేమ రాజ్యంలోని ప్రభుత్వ బాధ్యత అని శ్రీ లక్ష్మీదాస్ తెలిపారు.

ఆర్.టి.సి బస్సుచార్జీ రేట్లను తగ్గించాలని ప్రజలు కోరుతున్నప్పటికీ అధికారులు మన్నించకపోతే ప్రతిపక్షాలకు చెందిన రాజకీయపార్టీలు బస్సు చార్జీల హెచ్చింపునకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన చెప్పారు.

కొత్తగూడెం పౌరుల నిరసన

ఆర్.టి.సి. బస్సు చార్జీరేట్లు హెచ్చింపు ఫలితంగా ఇంతవరకు 7 పైసలు ఉండే ఆర్.టి.సి. బస్సు టిక్కెట్టు రేటు 16 పైసలకు పెరగడంతో స్థానిక పౌరులు ఆర్థిక ఇబ్బందులకు లోనవాల్సి వచ్చింది. బస్సు రేట్లు పెరుగుదల కారణంగా పెక్కుమంది బస్సులు ఎక్కడం మానివేశారు. కొత్తగూడెంలో రోజుకు 95 ట్రిప్పులు తిరిగే 12 బస్సులవల్ల ఆర్.టి.సి.కి రోజుకు 1600 రూపాయల ఆదాయం ఉండేది. రేట్లు హెచ్చించిన కారణాన ఈ ఆదాయం 300 రూపాయలకు పడిపోయింది పెంచిన బస్సు రేట్లను వెంటనే తగ్గించకపోతే బస్సు రేట్లు హెచ్చింపును వ్యతిరేకిస్తూ ఆందోళన ప్రారంభించడానికి కొత్తగూడెం కార్మికులు నిర్ణయం గైకొన్నారు.

హరిజన, గిరిజన వర్గాలకు తిరిగి రిజర్వేషన్లకై విజ్ఞప్తి

తంతి తపాలాశాఖ ఉద్యోగుల కొత్త సమాఖ్య తీర్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14

సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడిన కులాలకు, మైనారిటీవర్గాలకు తంతి తపాలాశాఖ ఉద్యోగాలలో రిజర్వేషన్ పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టాలని తంతి తపాల ఉద్యోగుల అఖిలభారతసమాఖ్య కేంద్ర విజ్ఞప్తి చేసినది.

ఇక్కడ రెండురోజులు జరిగిన సమాఖ్య ప్రథమ సమావేశం నేడు సమాప్తమైనది. రాజ్యాంగం హామీఇస్తున్నట్టు, తంతితపాలాశాఖలో అన్నితరగతుల ఉద్యోగాలకు ముఖ్యంగా ప్రమోషన్ ద్వారా భర్తీచేసే ఉద్యోగాలకు రిజర్వేషన్ పద్ధతిని పునరుద్ధరించాలని సమావేశంలో ఆమోదించినతీర్మానంలో కేంద్ర కమ్యూనికేషన్లశాఖ మంత్రికి విజ్ఞప్తి చేసారు.

ఉద్యోగులకు క్రింది తరగతి నుండి పైతరగతికి ప్రమోషన్ ఇవ్వడానికై నిర్వహించే పరీక్షల ప్రమాణాలను సడలించాలని కేంద్ర ప్రభుత్వానికి సమాఖ్య విజ్ఞప్తి చేసినది.

ప్రతిసంవత్సరం డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14వ తేదీ దేశమంతటా సెలవు రోజుగా ప్రకటించాలన్నది సమాఖ్య ప్రకటించిన కోర్కెలలో ఒకటి.

కృష్ణా జిల్లాలో ఇటీవల హరిజన బాలుని సజీవ దహనం సంఘటనపట్ల సమాఖ్య నిరసన ప్రకటించినది.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకు చెందిన తంతి తపాల ఉద్యోగుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకోసం పార్లమెంట్ చట్టం ఏర్పడిన ఈ సమాఖ్య సాధించిన పురోగతికి సమాఖ్య తొలి సమావేశానికి దేశంలో వివిధ ప్రాంతాలనుండి అనేక మందిప్రతినిధులు హాజరుకావడమే నిదర్శనం.

రాష్ట్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు నేడు బహిరంగ సమావేశాన్ని ప్రారంభిస్తూ, షెడ్యూల్డు తరగతులకు చెందిన సిబ్బంది ప్రయోజనాలను కాపాడడానికి సమాఖ్య కృషిని కొనియాడారు. సమాఖ్యను కార్మిక సంఘం తరహాలో నిర్వహించాలని ఆయన సూచించారు.

సమావేశంలో అణగారి ఉన్న వర్గాల వారికి ప్రత్యేక హక్కులు, సౌకర్యాలు కల్పించవలసిన అవసరం కలదనీ, అట్టి వర్గాలకు రాజ్యాంగ రీత్యా ఉన్న హామీల కాలపరిమితిని మరో పదిసంవత్సరాల వరకు పొడిగించాలని శ్రీ నరసింగరావు చెప్పారు.

రిపబ్లికన్ పార్టీకి చెందిన శాసన సభ్యుడు జి. వి. రమణయ్య తన ప్రసంగంలో ఈ సమాఖ్య స్థాపనకు దారితీసిన పరిస్థితులను వివరించారు. తంతితపాల ఉద్యోగుల జాతీయ సమాఖ్య కమ్యూనిస్టుల ఆధిపత్యం క్రింద ఉన్నదనీ, షెడ్యూల్డు తరగతుల సిబ్బందిప్రయోజనాలపట్ల జాతీయ సమాఖ్య శ్రద్ధ వహించక పోవడంవల్లనే ఈ కొత్త సమాఖ్యను ఏర్పాటు చేయడం జరిగినదని చెప్పారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ కమ్యూనిస్టులు కార్మిక వర్గంలో చీలికలు సృష్టిస్తున్నారని నిశితంగావిమర్శించారు. కార్మికుల సంక్షేమానికి పాటుపడడమే కార్మిక సంఘాల ఆశయంగా ఉండాలనీ, ఇతర కారణాల ద్వారా కార్మిక సంఘం స్వభావం మారరాదనీ, ఈ సూత్రమే ఐ. ఎన్ టి. యు. సి.కి ఆదర్శమని ఆయన చెప్పారు.

శాసన సభ్యుడు శ్రీ వి. రామారావు సమావేశ ప్రారంభంలో అతిథులకు స్వాగతం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు తరగతుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ తిరుపతి, సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎస్. కంజెల, ఆహ్వాన సంఘం కార్యదర్శి శ్రీ జి. వామన దాస్, ఇతరులు సమావేశంలో ప్రసంగించారు.

ఈ సమాఖ్యలో 8 వేల మంది సభ్యులు ఉన్నారని శ్రీ కంజెల తెలిపారు.

బహిరంగ సమావేశాన్ని మంత్రి ప్రారంభించిన అనంతరం సమావేశంలో డాక్టర్ అంబేద్కర్ 77వ జయంతి ఉత్సవం జరిపారు.

యు.పి.లో మధ్యాంతర ఎన్నికల యోచనకు దళ్ ప్రాతికూల్యం

ఢిల్లీలో హెచ్. సి. సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 యుఎన్ఐ

మైనారిటీలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలకొల్పాలన్నప్రయత్నం ఫలించకపోగా ఇప్పుడిక అవాంఛనీయమైన మధ్యాంతర ఎన్నికలను రుద్దుతున్నారని సంయుక్త విధాయక్ దళ్ నాయకుడు శ్రీ హెచ్. సి. సింగ్ నేడిక్కడ అన్నారు.

మధ్యాంతర ఎన్నికలు అరుదాలన్న నిర్ణయాన్ని రద్దుచేయాలని రాష్ట్రపతిని కోరడానికి విధాయక్ దళ్ తీసుకువచ్చిన ప్రతినిధివర్గానికి ఆయన నాయకత్వం వహించారు.

అసెంబ్లీకి వెలుపల సభ్యులుపార్టీలు ఫిరాయిస్తే గవర్నరు గుర్తించడానికి వీల్లేదని స్పీకర్ ఇచ్చిన రూలింగ్ అమలులో ఉన్నదని శ్రీసింగ్ అన్నారు.

విధాయక్ దళ్ కు సంబంధించినంత మట్టుకు నిష్క్రమించినట్టు చెప్తున్న వారి రాజీనామాలు తనకు అందలేదు కాబట్టి వారు ఇంకా దళ్‌లో ఉన్నట్టేనని ఆయన అన్నారు. దళ్ ఇప్పటికీ ఇప్పుడు అసెంబ్లీలో బలాబలాలు తేల్చుకోవడానికి సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. గవర్నరుకుకూడా ఇది తెలిసామని అయినా ఆయన మౌనం వహించారని శ్రీసింగ్ అన్నారు.

దళ్ నుండి విడిపోయారని చెప్తున్న 18మంది సభ్యులు జాము వెళ్ళిపోవడం లేదని తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారని ఆరుగురు వెళ్ళిపోయి నా కాంగ్రెస్ సంఖ్య 197కు మాత్రమే చేరుకొనగలదని ఆయన అన్నారు.

దళ్‌కు మెజారిటీ ఉన్నదన్న విషయములో గవర్నర్ ఎప్పుడూ అనుమానం వెల్లడించలేదని అందుచేతనే ఆయన కాంగ్రెస్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా కోరలేదని శ్రీసింగ్ అన్నారు. ఏ విధంగా చూచినా విధాయక్ దళ్‌కే ప్రభుత్వమేర్పాటు చేసేహక్కు కలదని ఆయన అన్నారు.

మోటారు కార్లకు పొగ రాకుండాచేసే శీతల ఇంధనాలు

న్యూయార్క్, ఏప్రిల్ 14

కార్లకు ఇప్పుటివలెపెట్రోలుకునుగాక సహజవాయువును ద్రవరూపంలోఅతి శీతల పరిచి ఇంధనంగా వాడటంవల్ల, వాతావరణాన్ని మలినపరిచేపొగలు, వాసన కార్లనుంచి వెలువడకుండా నివారించవచ్చునని, అమెరికన్ శాస్త్రవేత్త ఒకరు అన్నారు.

ఈయనపేరు రాబర్ట్ కార్. కాలిఫోర్నియా స్టేట్ కాలేజీలో భిక్షు లెక్చరర్. ఈ ద్రవరూప అతిశీతల సహజ వాయువును ఇంధనంగా ఉపయోగించటానికి వీలుగా కార్లని మార్చడం పెద్ద సమస్య ఏమీ కాదన్నారు.

దీనివల్ల ఉన్న ఒక పెద్ద ప్రయోజనం ఏమిటంటే ఈ ఇంధనాన్ని ద్రవరూపంలోకి మార్చినప్పుడు దీన్ని, నిల్వచేయటానికి కావలసిన స్థలం వాయురూపంలో ఉన్న దానిలో ఆరువందల వంతు మాత్రమే దీనిలో వృథా పోయేది అంటూ ఏమీ ఉండదు.

ఉన్న ఒక పెద్దసమస్య ఏమిటంటే ఈ అతి శీతల ద్రవాన్ని సర్వీసు స్టేషన్లలో నిల్వచేయటం ఎట్లా, దీనిని అక్కడ కారు ఇంజనులో పోయటం ఎట్లాగనేది.

అయితే, వ్యోమ నౌకల విషయంలో ఇట్లా గ్యాసులను ద్రవరూప పరచటం, నిల్వ, తిరిగి వాయు రూప పరచటం వంటివి ప్రస్తుతం అతరణలో ఉన్నవి.

నైజీరియా నుండి చీలిపోయిన ప్రాంతానికి టాంజానియా గుర్తింపు

దారుస్సలామ్, ఏప్రిల్ 14 రాయిటర్

నైజీరియానుండి చీలిపోయిస్వతంత్ర రాజ్యంగా ప్రకటించుకొన్న బియాఫ్రాను గుర్తించినట్టు టాంజానియా ప్రకటించింది.

విదేశాంగ వ్యవహారాలమంత్రి చెడీల్ ముగోంబా నేడీ విషయాన్ని ప్రకటించారు.

ప్రధాని ఇందిర ఢిల్లీకి తిరిగిరాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 (పి. టి. ఐ)

రాయ్‌బరేలీ అహమదాబాద్‌లను సందర్శించి ప్రధాని ఇందిరాగాంధీ నేడు సాయంత్రం ఇక్కడికి తిరిగి వచ్చారు.

Printed by K. R. Partabhiram, B.A., for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry.

కొలంబోలో చైనా గూఢచారుల ముఠాలు

కొలంబో, ఏప్రిల్ 14 యుఎన్ఐ

సింహళానికి వచ్చే చైనీస్ యాత్రికులపై ఇక్కడ పోలీస్ డిటెక్టివ్‌లు నిఘావేసి ఉంచుతున్నట్టు అధికారికంగా తెలియవచ్చినది.

ఇరుగు పొరుగు ఆసియాదేశాలను సరిచిన రహస్య సమాచార సేకరణకుగాను చైనీయులు కొలంబోలో ఒక గూఢచారిదళాన్ని ఏర్పాటుచేసినట్టు ప్రభుత్వం అనుమానిస్తున్నందున ఈ చర్య గైకొనడం జరిగినది.

ఇటీవల కొన్ని నెలల కాలంగా కొలంబో నగరానికి వస్తున్న చైనీయుల సంఖ్య పెరిగినది, వీరిలో ఎక్కువ మందికి బ్రిటిష్‌పాస్‌పోర్టులు ఉన్నాయి. హాంకాంగ్ నుండి వచ్చిన వ్యాపారస్తులమని చెబుతుంటారు, సింహళంలో స్థిరపడిన చైనీయుల సంఖ్య పెయ్యివరకు ఉంటుంది, వీరిలో చాలామందికి హోటళ్ళ వ్యాపారం కొందరు దంతవైద్య కేంద్రాలను, మరికొందరు బట్టల వ్యాపారాలు చేస్తుంటారు

1961 నుండి 1966వరకు సింహళంలో సోవియట్ యూనియన్‌కు ఉపయోగపడిన ఒక పెద్ద గూఢచారి ముఠాఉండేది, దీనికి సింహళ కౌశాంబాణిజ్యసంస్థమేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తుండిన ఒకపోలెండ్ పౌరుడు అధిపతి

బూర్గుంపాడులో వడ్రంగి వర్క్‌షాప్

(ఆంధ్రభూమి విశేష)

భద్రాచలం, ఏప్రిల్ 14

బూర్గంపాడు సమితి అధ్యక్షులు శ్రీ టి. వెంకటప్పయ్య బూర్గంపాడులో రూపాయల 1600 ఖరీదుతో కొలిచిన పలందరికీఅందుబాటులోయుండే ఒక వర్క్ షాప్ ప్రారంభోత్సవం చేసారు.

ఈ కేంద్రంలో స్థానికంగా యుండే వడ్రంగులకు పనికి వచ్చే పరికరాలు, మరరంపం, గుండ్రనిరంపం, తిరుగుడు పాన, అనే యంత్రపరికరాలు అమర్చబడియుండును. వడ్రంగులు - అవసరమున్నవారు వీటిని ఉపయోగించుకొనవచ్చును. ఇవి విద్యుచ్ఛక్తి సహాయంతో నడుపబడినవి.

ఈ ప్రారంభోత్సవానికి పాల్గొంచ ఫారెస్టు డివిజనల్ ఆఫీసరు, బూర్గంపాడ్ తహసీల్దారు హాజరైనారు.

మే ఆఖరున నగరంలో అఖిలభారత వీరశైవ గౌలీల మహాసభ

హైదరాబాద్, ఏప్రిల్ 14 (పి టి ఐ)

అఖిల భారత వీరశైవ గౌలీల (గొల్లలు) మహాసభ వచ్చేనెల 28న హైదరాబాద్‌లోజరుగుతుందని విశాఖపట్నానికి చెందిని కాంగ్రెస్ నాయకుడు శ్రీ యం. వీరమల్లప్ప నేడు ఇక్కడ వెల్లడించారు.

వీరశైవ గౌలీలకు చెందిన ఒక ప్రతినిధివర్గం రాష్ట్రగవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయిని కలుసుకొని ఈమహాసభను ప్రారంభించవలసిందని కోరిన నట్టున్నా దానికి తయన అంగీకరించినట్టున్నా ఆయన తెలియజేసారు.

అఖిలభారత వీరశైవ గౌలీల సమ్మేళనం కార్యదర్శి శ్రీ అడవప్పచట్టి ఈ సందర్భంలో చేసిన ప్రకటనలో దేశంలోని రెండులక్షలమంది వీరశైవ గౌలీల సాంఘిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి గైకొనవలసిన చర్యలగురించి చర్చించడానికై మొదటిసారిగా అఖిలభారత స్థాయిలో ఈ మహాసభను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

ఈనెలలో ఇక్కడ జరుగనున్న అఖిలభారత వీరశైవ గౌలీల మహాసభకు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన గౌలీలు సుమారు రెండువందల మందిప్రతినిధులుగా హాజరు అవుతారని ఆయన అన్నారు.

విద్యా ప్రమాణాలను మెరుగు పరచడానికి ప్రభుత్వయోచన

కర్నూలు లైయినింగు కాలేజీసభలో మంత్రి వివరణ

కర్నూలు, ఏప్రిల్ 14 (పి టి ఐ)

విద్యాసౌకర్యాలను పెంచడానికి బదులు, విద్యాప్రమాణాలను మెరుగు పరచడానికి ప్రభుత్వం ఇప్పుడు యోచిస్తున్నట్టు రాష్ట్రవిద్యామంత్రి శ్రీ టి. వి. రామయ్య గతరాత్రి ఇక్కడతెలియ చేసారు.

కొఠారీ కమిషన్ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు, కొఠారీకమిషన్ నివేదికలోని అంశాలను కూలంకషంగా పరిశీలించిన మీదటనేవిద్యావిధానంలో తీసుకొనిరావలసిన మార్పుల గురించి నిర్ణయం గైకొనడ మవుతుందన్నారు. ఉపాధ్యాయుల జీత భత్యాలను కొఠారీ కమిషన్‌సిఫార్సుల మేరకు త్వరలో సవరించడమవుతుందని రాష్ట్రవిద్యామంత్రి తెలిపారు.

టీచర్స్ లైయినింగు కాలేజీ విద్యార్థులకోసం ఆరులక్షల రూపాయల ఖర్చుతో ఇక్కడ నిర్మించిన 40 గదుల హాస్టల్ భవనానికి రాష్ట్రమంత్రి శ్రీ టి. వి. రామయ్య గతరాత్రి ప్రారంభోత్సవంచేస్తూ పై విధంగా ప్రసంగించారు.

8వ సంయుక్త వారం!

ప్రతివారు చూచి ఆనందిస్తున్న చిత్రం

అమ్మ అక్కచెల్లి వారి తల్లి ప్రేమ

పద్మశ్రీ ఎన్. టి. రామారావు, జమున, రామమోహన్, కాంతమ్మ, జగ్గయ్య, రాయాబేబి

దీపక్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

— పూర్ణా రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!!

బసంత్-హైద్రాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-00, 6-00, 9-30

శ్రీ దుర్గాకళామందిర్-వరంగల్

అశోక్-నిజామాబాద్ వెంకటలక్ష్మి—ఖమ్మంమెట్టు

5వ సంయుక్త వారం



సాగర్ నటరాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: ఉ. 2-00, 6.00, 9-30

లక్ష్మి శ్రీనివాస్ మహల్

వరంగల్ ఖమ్మంమెట్

నేడే చూడండి! నేడే చూడండి!!

అశేష ప్రజాదరణ పొందుతున్న అసమాన క్రైమ్ చిత్రం

గౌరీ ఆర్ట్ పిక్చర్స్ వారి

సర్కార్ ఎక్స్‌ప్రెస్

నిర్మాత: వై. వి. రావు దర్శకత్వం: ఎమ్. కృష్ణన్ మాటల రచయిత: ఎస్. భావనారాయణ సంగీతం: సత్యం

నటీనటులు: కృష్ణ, గుమ్మడి, బాలయ్య, రాజబాబు, కొట్టారక్కర, డా. రమేష్, రావికొండలరావు, విజయనిర్మల, విజయలలిత, జ్యోతిలక్ష్మి.

కమల్ లిబర్టీ మనోహర్

హైదరాబాదు బషీర్ బాగ్ సికిందరాబాద్

రోజు 3 ఆటలు: 2 30, 6-30, 9-30

అడ్వాన్స్ బుకింగ్ కమల్‌లో ఆటల సమయాలలో గలదు.

సరోజ్-వరంగల్ పూర్ణా రిలీజ్

నేర నిరోధంపై ప్రదర్శన ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14

నేర నిరోధక వారోత్సవాల సందర్భంగా గోషామహాల్‌లో పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి యీ నెల 16వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

పోలీసులు, రైల్వేలు, రైలుబళ్ళు, వైద్యశాఖ తంతితపాలాశాఖ, హోంగార్డులు కూడా పాల్గొంటున్న యీ ప్రదర్శనం ఎంతో ఆసక్తిదాయకంగా ఉండగలదని తెలుస్తున్నది. ఈ విధమైన ప్రదర్శనం ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం.

17వ తేదీనుండి 19వ తేదీవరకు ఉదయం 8 నుండి 11 వరకు తిరిగి సాయంత్రం 5 నుండి 8 గంటలవరకు తెరచి ఉంటుంది. 20వ తేదీ ఉదయంమాత్రమే తెరిచి ఉంటుంది. ప్రదర్శనకు ప్రవేశం ఉచితం.

బూర్గుంపాడు సమితిలో పన్నుల వసూళ్ళు

(ఆంధ్రభూమి విశేషిక)

భద్రాచలం, ఏప్రిల్ 14

బూర్గుంపాడ్ సమితికి సంబంధించిన పన్నుల వసూళ్ళ వివరాలనుబట్టి, సమితిలో ఎనిమిది గ్రామాలు నూటికి, నూరు పాళ్ళు, పదిగ్రామాలు నూటికి డెబ్బయి అయిదు పాళ్ళు ఆరుగ్రామాలు నూటికి ఏబది పాళ్ళు, ఆరు గ్రామాలు సగానికి తక్కువగా 1967-68 కాలూకా పన్నులు వసూలు చేసినట్లు తెలియజేయబడింది.

రాష్ట్రంలో కాకినాడ మాత్రమే శుభ్రంగా ఉన్నదని శ్రీగిరి వ్యాఖ్య

కాకినాడ ఏప్రిల్ 14 (పి.టి.ఐ)

కాకినాడ తప్పిస్తే రాష్ట్రంలో మిగతా ప్రాంతమంతా మురికిగా ఉన్నదని ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి గత బుధవారంనాడు ఇక్కడ అన్నారు.

లయన్స్‌క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయనపై విధంగా అన్నారు.

పట్టణాలను శుభ్రంగా, అందంగా ఉంచేటట్టు కృషిచేయవలసిందిగా శ్రీ గిరి క్లబ్ సభ్యులను, ప్రజలను ఉద్బోధించారు.

మైసూరు గవర్నరుగా ఉన్నప్పుడు బెంగుళూరును సుందర నగరంగా అభివృద్ధి పరచడానికి చేసిన కృషిని శ్రీ గిరి వివరించారు. ఇప్పుడు ఢిల్లీని అందంగా తీర్చి దిద్దడానికి కృషి చేస్తున్నట్టు ఆయన చెప్పారు.

స్వచ్ఛంద సేవా సంస్థలు ఆయా పట్టణాలు నగరాలు పరిశుభ్రంగా ఉండే పనులు చేపట్టాలని, సంఘ సేవలో రాజకీయాలు తగదనీ ఆయన అన్నారు.